




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 107 వెల : 4 బుధవారం 02 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12




## హెచ్‌సియూ భూ వివాదంపై
# ప్రభుత్వం దృష్టి

● మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష ● విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం ● బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం ● మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్1:** హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్‌ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో [illegible] ప్రచారం

వివరాలు 2లో



## నేడు వక్ఫ్ బిల్లుపై
# సమగ్ర చర్చ

● బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్
● ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి

**/న్యూఢిల్లీ,ఏప్రిల్ 01:** నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ జరుగనున్న నేపథ్యంలో నిర్వహించిన బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. కేంద్రం

వివరాలు 2లో

---

## హెచ్‌సీయూ భూముల్లో
# కాంగ్రెస్ విధ్వంసం

- ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం



**హైదరాబాద్,ఏప్రిల్1:** కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులు న్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం

వివరాలు 2లో



## సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

**కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి**

**/హైదరాబాద్,ఏప్రిల్1:** సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు.

వివరాలు 2లో

## కాంగ్రెస్ పాలనలో
# రైతుల కళ్లల్లో నీళ్లు

- ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
- రజతోత్సవ సభపై వరంగల్ నేతలో కేసిఆర్ చర్చ



**గజ్వేల్,ఏప్రిల్1:** కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం

వివరాలు 2లో

---



## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

2లో

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ



2లో

## లెక్కలు తీస్తే
# బొక్కలు విరుగుతాయ్

- హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



**/హైదరాబాద్,ఏప్రిల్1:** హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూని వర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేక పోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు.

వివరాలు 2లో

## పేదల ఇండ్ల కూల్చివేతకు
# వెళ్లిన బుల్డోజర్లు



- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

2లో

## పేదల ఆత్మగౌరవం పెంచేలా
# సన్నబియ్యం పంపిణీ

- మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్
- ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య



2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వ చ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆ మె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎ లాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరు కున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

(మొదటి పేజీ తరువాయి)

534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయిం చారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సా యంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసనలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

- మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్
- ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

**నల్లగొండ,ఏప్రిల్1:** పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు-, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేత బండి సంజయ్



చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం

## హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు.కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్శిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్నారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు.వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిద్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

## నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్ఠా త్మకంగా బావిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు బుధవారంనాడు పార్లమెంటు- ముందుకు రాబోతున్న తరుణంలో.. బిజెపి తన ఎంపిలకు విప్ జారీచేసింది. ఈ బిల్లుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఉభయ సభల ఆమోదంలభించేలా చూసేందుకు అధికార పార్టీ పట్టుదలగా ఉంది. పలు కారణాలతో విపక్షాలు విభేదిస్తున్న క్రమంలో బిల్లును ఈనెల 2న లోక్‌సభలో ప్రవేశపెడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. స్పీకర్ దీనిపై చర్చకు 8 గంటలు కేటాయించాలని నిర్ణయించారు. అనంతరం ఓటింగ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ ఎంపీలకు బీజేపీ మూడులైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా బుధవారంనాడు తప్పనిసరిగా సభకు హాజరుకావాలని, రోజంతా ఉండాలని, ప్రభుత్వ వైఖరికి బాసటగా నిలడాలని పార్టీ ఎంపీలను బీజేపీ కోరింది. కాగా, వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు బీఏసీ సమావేశానికి బీజేపీ మంగళవారంనాడు పిలుపునిచ్చారు. బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయించాలని బీఏసీలో నిర్ణయించారు. అయితే 12 గంటల సేపు చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో సమావేశం నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. వక్ఫ్ సవరణ బిల్లు-2024ను బుధవారంనాడు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం లోక్‌సభలో ప్రవేశపెడతారని, దీనిపై 8 గంటలసేపు చర్చ జరపాలని బీఏసీ సమావేశం నిర్ణయించిందని, అవసరాన్ని బట్టి సమయం పొడిగించే వీలుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభలో చర్చను తాము కోరుకుంటు న్నామని, ప్రతి రాజకీయ పార్టీకి తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉంటుందని, సవరణ బిల్లుపై ఏ పార్టీ ఎలాంటి వైఖరి తీసుకుందో ప్రజలు కూడా తెలుసుకోవాలని అనుకుంటారని చెప్పారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

- పచ్చివడ్ల పంటను అమ్ముకోవద్దు
- తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు
- వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట, మార్చి31:** అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. నేటినుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ప్రభుత్వాన్ని అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించాలని కోరారు.

## పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం




**/హైదరాబాద్,ఏప్రిల్1:** అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

### రంగారెడ్డి జిల్లా నాయకులకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

**హైదరాబాద్,ఏప్రిల్1:** త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి



రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి అవకాశం ఇస్తే.. మల్ రెడ్డి రంగారెడ్డికి ఛాన్స్ ఉంటుందని.. అదే జరిగితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం

## హెచ్‌బీ కాలనీలో సన్న బియ్యం పంపిణీలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్, ఏప్రిల్ 01(న్యూస్ 9):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ హెచ్‌బీ కాలనీ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య పాల్గొన్నారు. హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ మల్లేశ్ గౌడ్ చౌక ధరల దుకాణంలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాయని ఉదయ్ కిరణ్, సురేష్ గౌడ్, శ్రీనివాస్, శ్రవణ్ కుమార్ గౌడ్, భానురి నిక్కి, సురేష్, అనిల్, ఎస్. మల్లేష్, మల్లిఖార్జున్, జమ్మి, మహిళా కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శిగా మెరుగు చంద్ర మోహన్**



**ఉప్పల్, ఏప్రిల్ 01(న్యూస్ 9):** ఉప్పల్ నియోజకవర్గం కుషాయిగూడ రేషన్ షాపులో మంగళవారం సీనియర్ జర్నలిస్ట్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శిగా మెరుగు చంద్ర మోహన్ చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2,800 కోట్లు అదనపు వ్యయంతో సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 2,800 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. పేదలు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్ గంప కృష్ణ గుప్తా వెంకట్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు అవకాశం కల్పించాలి - కొత్తపల్లి సైదులు



**మిర్యాలగూడ 01 ఏప్రిల్,( న్యూస్ : 9 )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మొదటిసారిగా నూతనంగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బహుజన గిరిజన సామాజిక వర్గానికి చెందిన ముద్దుబిడ్డ,ప్రజల మన్నలను పొందిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ను మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్త వేద న్యూస్ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ కొత్తపల్లి సైదులు ఈ సందర్భంగా వారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ బహుజన వర్గానికి ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం సంతోష కరమని తెలియజేస్తూ వారు ముందు రోజుల్లో పేద ప్రజలకు,బడుగు బలహీన వర్గాల గిరిజన తెగలకు మరిన్ని మంచి సేవలు అందించాలని కోరుతూ భవిష్యత్తులో మరెన్నో అత్యున్నత పదవులు అధిరోహించాలని అలాగే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని ఆశిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు.

## రిటైర్డ్ జడ్జీలతో నిజ నిర్ధారణ కమిటీ నియమించాలి

**బాధ్యులను కఠినంగా శిక్షించి.. క్రైస్తవుల పై దాడులను అరికట్టాలి.**
**పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల ఆత్మకు శాంతి కలగాలని కోతులతో ర్యాలీ**





**మిర్యాలగూడ 01 ఏప్రిల్,( న్యూస్ : 9 )** ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి పట్ల తన ఆత్మకు శాంతి కలగాలని నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని చర్చి నుండి రాజీవ్ చౌక్ వద్ద వరకు ప్రముఖ పాస్టర్ల తోపాటుగా అనేక మంది క్రైస్తవులచే కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మీడియా ముఖంగా మాట్లాడుతూ అతని మృతి పై అనేక అనుమానాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ లోని రిటైర్డ్ జడ్జిలతో నిజ నిర్ధారణ కమిటీ నియమించి బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమారు,విద్యాసాగర్,అన్యా నాయక్,సిహెచ్ జనార్ధన్,ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య తోపాటుగా వివిధ ప్రముఖ పాస్టర్లు,క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# దేవినేని ఉమా...మౌనానికి అర్ధమేంటామ్మా



**క్రిష్ణా జిల్లా :**దేవినేని ఉమా మహేశ్వరరావు. క్రిష్ణా జిల్లాకు చెందిన కీలక నేత. టీడీపీలో సీనియర్ మోస్ట్ లీడర్. డైనమిక్ నేచర్ ఉన్న వారు. అనేక సార్లు ఆయన ఎమ్మెల్యేగా గెలిచి వచ్చారు. అయితే 2014 నుంచి 2019 మధ్యలో ఆయన కీలకమైన జల వనరుల శాఖను చేపట్టారు. ఆయన మంత్రిగా ఉండగానే పోలవరం ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఒక విధంగా పోలవరం విషయంలో ఉమా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు అనే చెప్పాలి.ఆయన టీడీపీలో బలమైన వాయిస్. పార్టీ మీద చంద్రబాబు మీద ఈగ కూడా వాలనిచ్చేవారు కాదు. వైసీపీని తనదైన పదునైన మాటలతో చీల్చి చెండాడే వారు. ఇక విపక్షంలోకి వచ్చాక కూడా ఉమా సౌండ్ ఏమీ తగ్గలేదు. ఆయన వైసీపీ మంత్రులుగా ఉన్న కొడాలి నాని పేర్ని నాని మీద సెటైర్లు పేల్చుతూ నిత్యం వార్తలలో నిలిచిన వ్యక్తి.

ఇక ఆయన 2019 ఎన్నికల్లో మైలవరం నుంచి పోటీ చేసి వైసీపీ నేత వసంత క్రిష్ణ ప్రసాద్ చేతిలో ఓటమి పాలు అయ్యారు అయిదేళ్ల పాటు వైసీపీలో ఉన్న వసంత క్రిష్ణ ప్రసాద్ సరిగ్గా ఎన్నికలకు ముందు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఆయన మైలవరం సీటు అందుకున్నారు. దాంతో త్యాగం చేయడం ఉమాకు తప్పింది కాదు.ఆ సమయంలో టీడీపీ అధినాయకత్వం ఆయనకు ఒక భారీ హామీ ఇచ్చిందని ప్రచారం సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే వచ్చే ఎమ్మెల్సీ ఖాళీలలో ఒక దానికి ఉమాకు ఇస్తామని స్పష్టం చేశారని చెప్పుకున్నారు. ఈ హామీతోనే ఉమా శాంతించి మైలవరంలో క్రిష్ణ ప్రసాద్ గెలుపు కోసం కృషి చేశారు అని అంటారు.ఇక ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికి ఎనిమిది ఎమ్మెల్సీ ఖాళీలను భర్తీ చేశారు. అలాగే మూడు రాజ్యసభ సీట్లకు ఖాళీలను భర్తీ చేశారు. కానీ ఎక్కడా ఉమా పేరు పరిశీలనలోకి తీసుకోలేదు. దాంతో ఆయన వర్గీయులు పూర్తి అసంతృప్తితో ఉన్నారని అంటున్నారు. ఉమా అయితే పెద్దల సభలో సీటు కచ్చితంగా దక్కుతుందని ఆశించారని అంటారు.అది దక్కకపోవడంతో పాటు 2027 దాకా మళ్ళీ మండలిలో ఖాళీలు లేకపోవడంతో ఉమా వర్గం డీలా పడిందని అంటున్నారు ఇక దేవినేని ఉమా అయితే ఈ మధ్య అంతా ఫుల్ సైలెంట్ గా ఉంటున్నారు అని అంటున్నారు. ఆయన ఎక్కడ ఉన్నారన్నది కూడా తెలియదు అని అంటున్నారు. ఆయన హైదరాబాద్ కే పరిమితం అయ్యారని ఏపీ వైపు చూడడం మానేశారని కూడా ప్రచారం సాగుతోంది.ఇక టీడీపీ ఆఫీసు వైపు కూడా చూడటం లేదని అంటున్నారు. తాజాగా చంద్రబాబు పోలవరం ప్రాంతాన్ని సందర్శించారు. బాబు వెంట ఎపుడూ కనిపించే ఉమా ఈసారి రాకపోవడం మీద కూడా చర్చ సాగింది. మాజీ జలవనరుల శాఖ మంత్రిగా ఉమా ఉండాల్సిన నేపథ్యంలో ఆయన గైర్ హాజరు కావడం మీడియాకు కూడా ఒక న్యూస్ అయింది అని అంటున్నారు.ఈ మొత్తం పరిణామాలను చూస్తున్న వారు మాత్రం దేవినేని ఉమా తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని అంటున్నారు. కేవలం హైకమాండ్ మాట మేరకే ఆయన మైలవరం టికెట్ ని త్యాగం చేసి రాజకీయంగా తన ప్రత్యర్ధి అయిన వసంత క్రిష్ణ ప్రసాద్ గెలుపునకు కృషి చేశారని అంటున్నారు. ఇపుడు సీటూ లేకుండా పోయింది. హామీ ఏమవుతుందో తెలియదు అని అనుచరులు అంటున్నారు. మరి దేవినేని ఉమా భవిష్యత్తు ఏమిటి అన్న చర్చ సాగుతోంది.ఆరు పదుల వయసులో ఉన్న ఉమా రాజకీయంగా చూస్తే సీనియర్ గానే ఉన్నారు. టీడీపీ ప్రస్తుతం కొత్త ఫిలాసఫీని ఫాలో అవుతోంది. దాని ప్రకారం చూస్తే సీనియర్లకు కేవలం గౌరవం మాత్రమే దక్కుతుంది అని అంటున్నారు. పదవుల విషయంలో కొత్త వారికే చాన్స్ అన్నది ఆచరణలో చూపుతున్నారు. అదే కనుక ఉమా విషయంలోనూ అప్లై అయితే ఆయన మాజీ మంత్రిగానే మిగిలిపోతారా అన్న చర్చ కూడా సాగుతోంది.

# కోటీశ్వరుడి 140 కి.మీ.ల పాదయాత్ర కథ

**గుజరాత్ :**భారతదేశంలో అత్యంత సంపన్నమైన కుటుంబాల్లో ఒకటి అంబానీ ఫ్యామిలీ. వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. అయితే ఈసారి ఆయన ఒక అనూహ్యమైన విషయంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఎండకన్నెరుగని జీవితాన్ని గడిపే అనంత్ అంబానీ ఇప్పుడు ఏకంగా 140 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేస్తున్నారు. గుజరాత్‌లోని జామ్ నగర్ నుంచి ప్రఖ్యాత కృష్ణ క్షేత్రం ద్వారకకు ఆయన కాలినడకన ప్రయాణిస్తున్నారు. ఈ పాదయాత్రకు సంబంధించిన విషయాలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఒకవైపు ఆయన చేస్తున్న ఈ సాహసానికి అందరూ ఆశ్చర్యపోతుంటే.. మరోవైపు ఎందుకు ఆయన ఇంత కష్టమైన ప్రయాణాన్ని ఎంచుకున్నారనే ప్రశ్న అందరి మనస్సుల్లో మెదులుతోంది.అనంత్ అంబానీ పాదయాత్ర సాఫీగా సాగేందుకు ప్రభుత్వం కూడా తగిన ఏర్పాట్లు చేసింది. జనాలు రద్దీగా ఉండే సమయాల్లో ఆయన నడవడం లేదు. కేవలం రాత్రి 11 గంటల తర్వాత నుంచి ఉదయం 6 గంటల వరకు మాత్రమే ఆయన పాదయాత్ర చేస్తున్నారు. దీనికి ముఖ్య కారణం ఆయన వ్యక్తిగత భద్రతను కాపాడటం.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటం. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అనంత్ అంబానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన యాత్రను కొనసాగిస్తున్నారు.–ఎందుకీ పాదయాత్ర? అసలు కారణం ఇదే!అయితే అనంత్ అంబానీ ఈ పాదయాత్ర ఎందుకు చేస్తున్నారనే విషయంపై చాలా మందికి స్పష్టత లేదు. కానీ ఇప్పుడు దీనికి సంబంధించిన అసలు కారణం బయటకొచ్చింది. ఈ నెల 10న అనంత్ అంబానీ తన 30వ పుట్టినరోజును జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయన ద్వారక చేరుకుని అక్కడి కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేయాలని



నిర్ణయించుకున్నారు. అందుకే ఆయన జామ్ నగర్ నుంచి ద్వారక వరకు 140 కిలోమీటర్ల దూరాన్ని కాలినడకన చేరుకునే ప్రయత్నం చేస్తున్నారు.–అనంత్ అంబానీ గురించి కొన్ని విశేషాలు..అనంత్ అంబానీ గురించి కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఆయన ముఖేష్ అంబానీ కుమారుడు. ప్రస్తుతం జియోతో సహా రిలయెన్స్‌కు చెందిన పలు కంపెనీల్లో డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల ఆయన దేశంలోనే అత్యంత ఖరీదైన వివాహం ద్వారా సెన్సేషన్ అయ్యారు. అంతేకాదు ప్రధాని నరేంద్ర మోదీని తన ప్రైవేట్ జూ 'వంతార'కు ఆహ్వానించి ఆయనతో ఒక రోజంతా గడిపారు. ఇప్పుడు తన పాదయాత్రతో మరోసారి వార్తల్లో నిలిచారు.–ద్వారకలో పుట్టినరోజు వేడుకలు..అనంత్ అంబానీకి జడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉంది. ఇంత భద్రత ఉన్న వ్యక్తులు సాధారణంగా రాజకీయ పాదయాత్రలు చేస్తుంటారు. కానీ అనంత్ అంబానీ రాజకీయ నాయకుడు కాదు. ఆయన చేస్తున్నది ఒక ఆధ్యాత్మిక పాదయాత్ర. తన 30వ పుట్టినరోజు నాటికి ద్వారక చేరుకోవాలనే సంకల్పంతో ఆయన ఈ యాత్రను ప్రారంభించారు. ఏప్రిల్ 10న ఆయన పుట్టినరోజు కావడంతో ఆ రోజు ద్వారకలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.–రాత్రిపూట మాత్రమే యాత్ర.. ఎందుకంటే?మార్చి 27న అనంత్ అంబానీ తన పాదయాత్రను ప్రారంభించారు. జామ్ నగర్ నుంచి ద్వారకకు ఉన్న 140 కిలోమీటర్ల దూరాన్ని ఆయన రోజుకు 15 నుంచి 20 కిలోమీటర్ల మేర నడుస్తున్నారు. జడ్ ప్లస్ భద్రత ఉన్న వ్యక్తి రోడ్డుపైకి వచ్చి యాత్ర చేస్తే ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉంది. ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకే ఆయన రాత్రి సమయంలో మాత్రమే యాత్ర చేస్తున్నారు. తెల్లవారుజామున తన యాత్రను ముగించి పగటిపూట విశ్రాంతి తీసుకుంటున్నారు.–మందీమార్బలం.. భద్రతా సిబ్బందితో కలిసి..అనంత్ అంబానీ వెంట దాదాపు 100 మంది సిబ్బంది ఈ యాత్రలో పాల్గొంటున్నారు. వారిలో కొందరు ఆయనకు కావాల్సిన ఏర్పాట్లు చూసుకుంటుంటే.. మరికొందరు వాహనాల్లో ఆయన్ను అనుసరిస్తున్నారు. ఇంకొందరు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది. దారి పొడవునా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీరంతా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.–భార్య కూడా ద్వారకకు..ఏప్రిల్ 8 నాటికి అనంత్ అంబానీ భార్య రాధికా మర్చంట్ కూడా ద్వారక చేరుకుంటారు. ఆ తర్వాత ఒకట్రెండు రోజుల్లో అనంత్ అంబానీ కూడా పాదయాత్ర ద్వారా అక్కడికి చేరుకుంటారు. ఏప్రిల్ 10న అనంత్ అంబానీ పుట్టినరోజు సందర్భంగా ఇద్దరూ కలిసి ద్వారకలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అధిక బరువు సమస్య, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ అనంత్ అంబానీ ప్రతిరోజూ 10 నుంచి 15 కిలోమీటర్లు నడుస్తుండటం నిజంగా ఆశ్చర్యకరమని నెటిజన్లు అంటున్నారు. ఆయన సంకల్ప శక్తికి అందరూ హ్యాట్సాఫ్ చెబుతున్నారు. మొత్తానికి అనంత్ అంబానీ తన 30వ పుట్టినరోజును ద్వారకలో జరుపుకోవాలనే తపనతో చేస్తున్న ఈ పాదయాత్ర ఇప్పుడు దేశవ్యాప్తంగా ఒక ఆసక్తికరమైన అంశంగా మారింది.

# 'దీపక్ తాట తీయరా?'... పవన్ కు వైసీపీ మహిళా నేతల ప్రశ్నలు



**రాజమండ్రి:**రాజమండ్రి బొల్లినేని ఆస్పత్రిలో ఆత్మహత్యకు పాల్పడి, అక్కడే చికిత్స తీసుకుంటున్న బాధితురాలి కుటుంబాన్ని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, ఆ పార్టీ అధికార ప్రతినిధి శ్యామల, మాజీ ఎంపీ భరత్ లు పరామర్శించారు! ఈ సందర్భంగా కీలక డిమాండ్ ను తెరపైకి తెస్తూ.. ప్రభుత్వం పైనా, డిప్యూటీ సీఎం పవన్ పైనా సంచలన వ్యాఖ్యలు చేశారు. అవును... రాజమండ్రి బొల్లినేని ఆస్పత్రిలో ఆత్మహత్యకు పాల్పడి, అక్కడే చికిత్స తీసుకుంటున్న బాధితురాలి కుటుంబాన్ని వైసీపీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్సీ వరుదు కల్యాణి... ఆస్పత్రి బెడ్ పై అచేతనంగా పడి ఉన్న బాధితురాలిని చూస్తే కడుపు తరుక్కుపోతుందని.. ఆ తల్లితండ్రులకు 12 ఏళ్ల తర్వాత పుట్టిన బిడ్డ ఆమె అని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె సూసైడ్ నోట్ చదవడం జరిగిందని తెలిపారు. ఈ సమయంలో.. కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం గా పనిచేస్తున్న దీపక్ అనే వ్యక్తి ఆమెను మోసం చేసి, బ్లాక్ మెయిల్ చేయడం జరిగిందని.. ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని.. ఈ విషయాలను బాధిత యువతి సూసైడ్ నోట్ లో ప్రస్థావించడం జరిగిందని తెలిపారు.

ఇంతటి ఘోరం జరిగితే విద్యార్థి సంఘాలు ధర్నాలు చేస్తే, మాజీ ఎంపీ మార్గాని భరత్ స్పందించి మాట్లాడితే.. అప్పుడు ప్రభుత్వంలో చలనం వచ్చి కేసు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ఘటన జరిగిన సమయంలోని సీసీ టీవీ ఫుటేజ్ ని తల్లితండ్రులకు ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు.సీఎం ఉన్నారు, డిప్యూటీ సీఎం ఉన్నారు.. హోంమంత్రిగా ఓ మహిళ ఉన్నప్పటికీ.. ఘటన జరిగి 10 రోజులు అవుతున్నా వారి నుంచి స్పందన రావడం లేదని.. పోలవరం వరకూ వచ్చిన సీఎం చంద్రబాబు, అక్కడికి సమీపంలోనే ఉన్న బాధిత కుటుంబాని పరామర్శించడానికి రాలేదని విమర్శించారు.ఇక డిప్యూటీ సీఎం నియోజకవర్గం పక్కనే ఉందని.. మహిళలను ఎవరైనా వేదిస్తే తాట తీస్తానని చెప్పిన ఆయన ఇప్పుడు ఎక్కడున్నారని వరుదు కల్యాణి ప్రశ్నించారు. ఈ సందర్భంగా బాధిత మహిళను ఎంతో దారుణంగా వేధించిన దీపక్ అనే వ్యక్తి తాట పవన్ కల్యాణ్ తీయరా అని అడిగారు.ఇదే హాస్పటల్ లో ఆమె ఆత్మహత్యకు పాల్పడితే.. అదే ఆస్పత్రిలో ఆమెకు ట్రీట్ మెంట్ జరుగుతుంటే ఆమెకు ఏమి న్యాయం జరుగుతుందని వైసీపీ మహిళా నేత ప్రశ్నించారు. ఈ ఘటనపై సిట్ వేసి దర్యాప్తు జరపాలని.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడతామని తెలిపారు.ఇదే సమయంలో... బాధిత కుటుంబం తల్లడిల్లిపోతున్న సమయంలో, సహాయంగా ఉండాల్సిన ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందని వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల అన్నారు. మహిళలను న్యాయం జరిగితే ఊరుకోమన్న పవన్ ఇప్పుడు ఎక్కడున్నారని ఆమె ప్రశ్నించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించే ఏర్పాటు చేయాలని.. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరగాలని ఆమె డిమాండ్ చేశారు.ఇదే క్రమంలో... బాధితురాలిని దారుణంగా హింసించిన దీపక్ ను శిక్షించాలని.. అధికార టీడీపీకి అతడు సన్నిహితుడు కావడంతోనే ప్రభుత్వం ఏ రకమైన చర్యలూ తీసుకోవడం లేదని రాజమండ్రి మాజీ ఎంపీ భారత్ మండిపడ్డారు. బాధిత యువతి తనకు తానుగా ఇంజక్షన్ చేసుకోలేదని.. ఆమెకు ఇంజక్షన్ ఎవరు చేశారో ఆస్పత్రి వర్గాలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రేమించి.. పెళ్లంటే చంపేశాడు శవంతో 105 కి.మీ. జర్నీ

**విశాఖ :**ఈ దుర్మార్గ ప్రేమికుడి గురించి తెలిస్తే.. ఇలాంటోడు కూడా ఉంటాడా? అనిపిస్తుంది. అంతేకాదు.. ఎంత స్నేహమైతే మాత్రం దారుణ నేరం చేసిన తర్వాత తప్పించేందుకు సాయం చేసిన ఇద్దరు స్నేహితుల వైనం ఆందోళనకు గురి చేస్తుంది. ప్రేమించిన పాపానికి ప్రాణాలు తీసేసిన ఈ సైకో ప్రేమికుడు.. చంపేసిన తర్వాత ఆ కేసు నుంచి తప్పించుకోవటానికి చేసిన ప్రయత్నాల గురించి తెలిస్తే.. ఇలాంటి స్టోరీలు సినిమాల్లో మాత్రమే కనిపిస్తాయి కదా? అనుకోకుండా ఉండలేం. అసలేం జరిగిందంటే.విశాఖ జిల్లా సాలూరు మండలానికి చెందిన 20 ఏళ్ల ఐశ్వర్య ఒక వస్త్రదుకాణంలో పని చేస్తుంది. ఆమెకు రాంబాబు అనే యువకుడితో పరిచయమైంది. అతనికి అప్పటికే



పెళ్లైంది. కానీ.. ఈ విషయం ఐశ్వర్యకు తెలీదు. అతను ఆసుపత్రులకు ఆక్సిజన్ సిలిండర్లు సప్లై చేస్తుంటాడు. రాంబాబుతో పరిచయం ప్రేమగా మారింది. కొంతకాలంగా సాగుతున్న ప్రేమకు పెళ్లితో శుభం కార్డు వేయాలని అడిగేది. అతను ఆ ప్రస్తావనను తప్పించేవాడు. ఇదిలా ఉంటే.. ఈ ఇద్దరు సొంతూరుకు రావటం..తిరిగి వైజాగ్ కు వెళ్లేందుకు బండి మీద కలిసి వెళ్లాలని ప్లాన్ చేశారు. అరిలోవ సమీపంలో వీరి మధ్య మళ్లీ పెళ్లి ప్రస్తావన వచ్చింది. దీనిపై ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఐశ్వర్య గొంతుకు తాడు బిగించిన రాంబాబు ఆమెను చంపేశాడు.ఒక స్నేహితుడు సాయంతో టూవీలర్ మీద రాత్రివేళలో సాలూరుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. బండి మీద ఆమెను మధ్యలో కూర్చోబెట్టి ముఖానికి చున్నీ కట్టేశారు. నేషనల్ హైవే మీద చీపురువలసకు తీసుకొచ్చారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అన్న దాత సుఖీభవ లబ్దిదారులను తేల్చేసారా




**హైదరాబాద్ :**రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో భారీ హామీలను ఇచ్చింది. అందులో భాగంగా రైతులను ఆదుకునేందుకు వైసీపీ తెచ్చిన రైతు భరోసాని మించి సాయం ఇస్తామని ప్రకటించింది. ఏకంగా ఇరవై వల రూపాయల ఆర్ధిక సాయం ఏడాదికి ప్రతీ రైతుకూ అందుతుందని కూడా పేర్కొంది.అయితే 2024 జూన్ 12న అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం తొలి ఏడాది మాత్రం రైతుల ఖాతాలో ఒక్క రూపాయి కూడా నిధులను జమ చేయలేదు. దానికి సంబంధించిన విధి విధానాలను రూపొం దిస్తున్నామని చెబుతూ వచ్చారు. అయితే అనేక చర్చల తరు వాత కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ సమ్మాన్ పథకం నిధులతో కలిపే తాము కూడా ఈ సాయం ఇస్తామని వెల్లడించారు.అలా కనుక చూస్తే కేంద్రం ఏడాదికి ఆరు వేల రూపాయలు ఒక్కో రైతుకూ సాయం అందిస్తోంది. అది కూడా మూడు విడతలుగా ఒక్కో విడతలో రెండు వేల రూపాయలు వంతున ఇస్తున్నారు. అలా తాము కూడా మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇస్తామని కూటమి ప్రభుత్వం చెబుతోంది.అంటే మొత్తం 20 వేల రూపాయలలో ఆరు వేల రూపాయలు కేంద్రం నుంచి వచ్చే సాయం పోనూ కూటమి ప్రభుత్వం చెల్లించేది 14 వేల రూపాయలు అన్న మాట. ఇక లబ్దిదారులు ఎంత మంది ఉంటారు అన్న చర్చ కూడా ఉంది. మామూలుగా అయితే ఏపీలో రైతులు 60 లక్షలకు పైబడి ఉన్నారని లెక్క అయితే ఉంది. కానీ ఈ మొత్తం రైతులకు కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ఇవ్వడం లేదు. కేవలం 42 లక్షల మందికి మాత్రమే ఈ పథకం కింద నిధులు అందుతున్నాయి. అయితే అర్హులను మరో మూడు లక్షల మందిని గుర్తించి వారికి కూడా పథకం వర్తింప చేస్తామని కేంద్ర అధికారులు చెబుతున్నారు.ఆ లెక్కన చూసుకుంటే 45 లక్షల మంది అన్న మాట. మరి రాష్ట్రంలో అరవై లక్షల మంది ఉంటే మిగిలిన పదిహేను లక్షల మంది సంగతి ఏమిటి అన్న ప్రశ్నలు వస్తున్నాయి. కానీ ఏపీలో కూటమి ప్రభుత్వం కూడా కేంద్ర లెక్కలనే తీసుకుని అన్నదాత పథకం అమలు చేయాలనుకుంటే ఆ 15 లక్షల మందికి అన్యాయం జరుగుతుంది అని అంటున్నారు.అయితే లబ్దిదారులను పీఎం కిసాన్ పథకంతో సరిపోల్చుకుని అన్న దాత పథకం ఇవ్వాలని చూస్తున్నారు అని అంటున్నారు. దాంతో వీరే ఇక మీదట అన్నదాత సుఖీభవ లబ్దిదారులు కూడా అవుతారు అని అంటున్నారు. వీరు కాకుండా ప్రత్యేకంగా గురించి ఇవ్వాలీ అంటే మొత్తం 20 వేల రూపాయలు ఒక్కో రైతు ఖాతాలో వేయాలి. అది ఇబ్బందికరం అవుతుంది.అంతే కాకుండా ప్రత్యేకంగా వారికి ఇస్తే కేంద్ర నిధులతో సంబంధం లేకుండా మాకూ ఇరవై వేలు ఇవ్వాలని ఈ 45 లక్షల మంది కూడా కోరుతారు. దాంతో కేంద్రం పెట్టిన మార్గదర్శకాల మేరకు వారు ఎంపిక చేసిన రైతులను వారినే లబ్దిదారులుగా గుర్తించి పథకం అమలు చేయాలని కూటమి ఆలోచిస్తోంది అని వార్తలు వస్తున్నాయి.మరి ఇదే కనుక జరిగితే మొత్తం ఏపీ రైతాంగంలో నాలుగవ వంతు పథకం అందక మిగిలిపోతారు అని అంటున్నారు. వారు ప్రభుత్వం మీద ఆగ్రహంగా ఉంటారు అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే కేంద్ర పథకంతో సంబంధం లేకుండా మొదట ఇస్తామన్న 20 వేల రూపాయలను అందరికీ వర్తింపచేయాలన్న డిమాండ్ కూడా ఉంది.అయితే రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్ధిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ లో 6,300 కోట్ల రూపాయలనే కేటాయించింది. ఆ మేరకే లబ్దిదారులకు పథకం అందుతుందని అంటున్నారు. వైసీపీ నాయకులు మాత్రం
ఏపీలో ఉన్న మొత్తం 60 లక్షల మంది రైతులకు పథకం వర్తింప చేయాలనీ అంటే 10 వేల కోట్లకు పైగా బడ్జెట్ అవుతుందని కూటమి ప్రభుత్వంలో లబ్దిదారులను తగ్గిస్తే ఊరుకోమని చెబుతున్నారు. చూడాలి మరి ఈ పథకం అమలు అయితే ఎలా ఉంటుందో.

# ఆ బిడ్డకు తండ్రి నేను కాదేమో..
## మాజీ భార్యపై ఎలన్ మస్క్ షాకింగ్ కామెంట్స్



**అమెరికా:**ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మరోసారి తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తన మాజీ ప్రియురాలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఆష్లే సెయింట్ క్లేర్‌కు పుట్టిన బిడ్డ తన 13వ సంతానం కాదనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. అంతేకాదు ఆ బిడ్డ ఎవరో తెలుసుకోవాలనే ఆసక్తి కూడా తనకు లేదని షాకింగ్ కామెంట్స్ చేశారు.కొన్నేళ్ల క్రితం మస్క్, ఆష్లే ప్రేమలో ఉండగా వారికి ఒక మగ బిడ్డ జన్మించాడు. అయితే ఆ తర్వాత వారి బంధం ముగిసింది. కోర్టు ఆదేశాల ప్రకారం.. మస్క్ ఆష్లేకు ఏటా 5 లక్షల డాలర్లు ఖర్చుల నిమిత్తం చెల్లిస్తున్నారు.ఈ వ్యవహారం తాజాగా మళ్లీ తెరపైకి వచ్చింది. అమెరికాకు చెందిన హక్కుల కార్యకర్త లారా లూమర్.. ఆష్లే సెయింట్ క్లేర్‌పై ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఆష్లే తన అందంతో ధనవంతులను ఆకర్షిస్తుందని, లక్ష డాలర్ల విలువైన కారులో తిరుగుతూ కెమెరాకు చిక్కిందని లూమర్ ఆరోపించారు. ఆ కారును మస్క్ బహుమతిగా ఇచ్చారని ఆష్లే గర్వంగా చెప్పుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా తన బిడ్డ కోసమే ఆష్లే ఆ టెస్లా కారును అమ్ముకుంటున్నట్లు చెబుతున్న వీడియోను కూడా లూమర్ షేర్ చేశారు.లూమర్ పోస్ట్‌పై స్పందించిన ఎలాన్ మస్క్.. ఆ బిడ్డ తన బిడ్డ కాదనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. "ఆ బాబు నా బిడ్డా? కాదా? అనేది నాకు తెలియదు. అంతేకాదు.. ఆ బిడ్డ ఎవరో తెలుసుకోవాలని నాకు లేదు. న్యాయస్థానం ఆదేశాలు కూడా అవసరం లేదు. నిజం ఏంటో తెలీదు కాబట్టి.. నేను ఇప్పటి వరకు ఆమెకు 2.5 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.21 కోట్లు) ఇచ్చాను. ఏటా 5 లక్షల డాలర్లు పంపాను" అని మస్క్ బదులిచ్చారు.మస్క్ వ్యాఖ్యలపై ఆష్లే సెయింట్ క్లేర్ తీవ్రంగా స్పందించారు. తాను గర్భవతిగా ఉన్న సమయంలోనే బిడ్డకు తండ్రి ఎవరో తెలుసుకోవడానికి పరీక్ష చేయించమని మస్క్‌ను కోరితే ఆయన వద్దన్నారని ఆమె కౌంటర్ ఇచ్చారు. "బిడ్డ కడుపులో ఉన్నప్పుడే టెస్ట్ చేయించమంటే.. నువ్వు వద్దన్నావు. నాకు డబ్బులు కూడా సక్రమంగా పంపటం లేదు. మన బిడ్డ కోసం పంపుతున్నావు.. నన్ను ఇబ్బంది పెట్టడానికి తక్కువ మొత్తం ఇస్తున్నావు. కానీ, నువ్వు నీ కొడుకును ఇబ్బందిపెడుతున్న విషయం మరిచిపోతున్నావు. సోషల్ మీడియాలో నా పరువు తీయడానికి ప్రయత్నిస్తున్నావు" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వివాదం ఈ ఏడాది ఫిబ్రవరిలో మొదలైంది. ఆష్లే సెయింట్ క్లేర్ తాను ఒక బిడ్డకు జన్మనిచ్చినట్లు ప్రకటించారు. బిడ్డ సంరక్షణ కోసం ఆమె న్యూయార్క్ సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. మస్క్ తన బిడ్డను కేవలం మూడుసార్లు మాత్రమే కలి శాడని, బిడ్డ సంరక్షణలో అతడికి ఎలాంటి భాగస్వామ్యం లేదని ఆమె ఆరోపించారు. అంతేకాకుండా తమ ఇద్దరి మధ్య ఉన్న సంబంధం గురించి బయటపెట్టకుండా మస్క్ ప్రయత్నించారని కూడా ఆమె వెల్లడించారు. తన బిడ్డకు మస్క్ తండ్రి అని వాదిస్తూ, గర్భం దాల్చిన సమయంలో తాను వేరే ఎవరితోనూ లైంగిక సంబంధం పెట్టుకోలేదని ఆమె స్పష్టం చేశారు. మొత్తానికి ఎలాన్ మస్క్ చేసిన ఈ సంచలన వ్యాఖ్యలు మరోసారి ఆయన వ్యక్తిగత జీవితాన్ని చర్చనీయాంశంగా మార్చాయి. ఈ వివాదం ఎంతవరకు వెళ్తుందో చూడాల్సి ఉంది.

# ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేకు
## 'రోడ్‌బ్లాక్'గా మారిన ఒక ఇల్లు

**ఢిల్లీ:**ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే.. చార్ ధామ్ యాత్రకు దగ్గరి దారి. ఇది పూర్తయితే ఎంతో మంది భక్తులకు సౌకర్యంగా ఉంటుంది. కానీ ఒకే ఒక్క కుటుంబం.. వారి ఇల్లు ఆ రోడ్డు నిర్మాణంతో తాము వీధిన పడలేమంటూ పోరాడుతోంది. దాదాపు 27 ఏళ్లు గా ఈ ఎక్స్ ప్రెస్ వేను అడ్డుకుంటోంది. అంతా పూర్తయ్యి మధ్యలో వీరి ఇల్లు కారణంగా నిర్మాణం ప్రారంభించలేకపోతున్నారు. ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేకు 'రోడ్‌బ్లాక్'గా మారిన ఒక ఇల్లు కథను ఇప్పుడు తెలుసుకుందాం.1990వ దశకంలో వీర్సేన్ సరోహా తన కుటుంబంతో కలిసి ఢిల్లీ సమీపంలోని మండోలాలో 1600 చదరపు మీటర్ల స్థలంలో ఉన్న ఒక సాధారణ ఇంట్లో నివసించేవారు. ఆ సమయంలో ఆ ప్రాంతం పూర్తిగా గ్రామీణ ప్రాంతం. ఇళ్లు, పొలాలు అక్కడక్కడ విస్తరించి ఉండేవి. 1998లో ఉత్తరప్రదేశ్ హౌసింగ్ బోర్డు ఢిల్లీ-ఘజియాబాద్ సరిహద్దుకు సమీపంలోని ఆరు గ్రామాల్లో 2614 ఎకరాల భూమిని సేకరించి మండోలా హౌసింగ్ స్కీమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రకటించింది. చాలా కుటుంబాలు తమ భూములను ప్రభుత్వానికి అప్పగించడానికి అంగీకరించాయి.అయితే వీర్సేన్ మాత్రం తన భూమిని ఇవ్వడానికి నిరాకరించారు. ఆయన తన పోరాటాన్ని అలహాబాద్ హైకోర్టుకు తీసుకువెళ్లారు. హైకోర్టు ఆయన భూమి సేకరణ ప్రక్రియను నిలిపివేస్తూ ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుండి ఆ కుటుంబం సంవత్సరాల తరబడి న్యాయ పోరాటం చేస్తూనే ఉంది. ప్రస్తుతం ఈ కేసును వీర్సేన్ మనవడు పోరాడుతున్నారు.చాలా కాలం పాటు నిరసనలు.. పథకం అభివృద్ధిలో జాప్యం కారణంగా ఆ ప్రణాళిక ప్రకారం ఇక్కడ నివాస గృహాలు నిర్మించబడవని అందరూ గ్రహించారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తన ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే కోసం భూమిని సేకరించడం ప్రారంభించడంతో హౌసింగ్ బోర్డు తన ప్రయత్నాలను విరమించుకుంది. చాలా కుటుంబాలు భూసేకరణకు అంగీకరించినప్పటికీ వీర్సేన్ కుటుంబం మాత్రం తమ నిర్ణయానికి కట్టుబడి ఉంది. 1990ల నుండి ఈ ఇల్లు తన అసలు స్థితిని కొనసాగించింది. కానీ చుట్టుపక్కల పరిసరాలు పూర్తిగా మారిపోయాయి. ఈ రహదారి అక్షరధామ్‌ను ఉత్తరాఖండ్ కొండలతో కలుపుతూ నిర్మితమవుతోంది.- రెండు భాగాలుగా నిర్మాణ పనులునేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ఎక్స్‌ప్రెస్‌వేను అక్షరధామ్ నుండి ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే వరకు రెండు భాగాలుగా



నిర్మిస్తోంది. మొదటి భాగం అక్షరధామ్ నుండి లోని (ఉత్తరప్రదేశ్ సరిహద్దు) వరకు 14.7 కిలోమీటర్లు, రెండవ భాగం లోని నుండి ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వేలోని ఖేక్ర వరకు 16 కిలోమీటర్ల మేర ఉంటుంది. వీర్సేన్ యొక్క 1,600 చదరపు మీటర్ల ఇల్లు అడ్డుగా ఉండటంతో ఈ రెండు భాగాలు దాదాపు పూర్తయ్యాయి.మొత్తం 212 కిలోమీటర్ల ఈ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఈ రహదారి ఈ జూన్‌లో ప్రారంభం కావాల్సి ఉంది. అయితే వీర్సేన్ యొక్క ఖాళీ రెండు అంతస్తుల ఇల్లు కారణంగా దీని ప్రారంభం ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఇంటి యజమాని.. అతని కుటుంబం సుప్రీంకోర్టులో న్యాయపరమైన అభ్యంతరాలు దాఖలు చేయడంతో ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం నిలిచిపోయింది.మండోలా హౌసింగ్ ప్రాజెక్ట్ అభివృద్ధిని ప్రకటించిన సమయంలో ప్రభుత్వం చదరపు మీటరుకు రూ. 1,100 నష్టపరిహారం చెల్లించింది. దీని కారణంగా దాదాపు 1,000 మంది రైతులు.. ఇంటి యజమానులు ప్రభావితమయ్యారని నవభారత్ టైమ్స్ నివేదించింది.సంవత్సరాల క్రితం అందించిన చెల్లింపులను మొత్తం 94% మంది అంగీకరించారు. ప్రభుత్వం అందించిన చెల్లింపును తిరస్కరించిన అరుదైన వ్యక్తుల సమూహంలో వీర్సేన్ ఒకరు.మండోలాలో మెరుగైన నష్టపరిహారం కోసం జరిగిన నిరసనకు నాయకత్వం వహించిన నీరజ్ త్యాగి ప్రకారం.. వివాదంలో ఉన్న ఇరు పక్షాలు ఎక్కువ చెల్లింపులు పొందాలని కోరుకున్నాయి. 2007లో వీర్సేన్ అలహాబాద్ హైకోర్టులో కేసు దాఖలు చేశారు. 2010లో వీర్సేన్ భూమిని స్పష్టంగా గుర్తించాలని యూపీ హౌసింగ్ బోర్డును ఆదేశిస్తూ తీర్పు వెలువడింది. అయితే, ఆయన కేసు పరిష్కారమయ్యేలోపే వీర్సేన్ మరణించారు.2017 నుండి 2020 వరకు తమ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేసింది. మండోలా సమీపంలో ఒక రాంప్‌ను నిర్మించడానికి భూమి అవసరమైంది. 2020లో హౌసింగ్ బోర్డు తమ భూమి యాజమాన్యంలో కొంత భాగాన్ని, ఆ ఇంటితో సహా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాకు విడుదల చేసింది. 2024లో వీర్సేన్ సరోహా మనవడు లక్ష్యవీర్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఆ భూమిని హౌసింగ్ బోర్డుకు ఇవ్వకూడదని వాదించారు. సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టులోని లక్నో బెంచ్‌కు బదిలీ చేసింది. ఏప్రిల్ 16న లక్నో బెంచ్ ఈ విషయంపై విచారణ జరపనుంది.ఈ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్ ప్రజలకు చాలా ముఖ్యమైనది కాబట్టి, ఈ విషయాన్ని వెంటనే పరిష్కరించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ రహదారి ప్రారంభం ఈ న్యాయ ప్రక్రియలపై ఆధారపడి ఉంటుంది.అక్షరధామ్ ,మధ్య ప్రయాణం ఢిల్లీ నుండి బాగ్‌పత్ వరకు మొత్తం ప్రయాణ సమయాన్ని 30 నిమిషాల కంటే తక్కువకు తగ్గిస్తుంది.

# మన సికింద్రాబాద్ నుంచి టూర్ ప్యాకేజీ
## ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే

**సికింద్రాబాద్ :**వేసవి సీజన్‌లో ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. తిరువణ్ణామలై (అరుణాచలం)- రామేశ్వరం- కన్యాకుమారి పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రవేశపెట్టింది.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. మే 22వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మధిర, ఏపీలో విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు.ఈ ప్యాకేజీలో తిరువణ్ణామలై- రామేశ్వరం- మధురై- కన్యాకుమారి, తిరువనంతపురం- తిరుచ్చి- తంజావూరు ఉన్నాయి. తిరువణ్ణామలైలో అరుణా చలేశ్వ



రుడిని దర్శించుకోవచ్చు. రామేశ్వరం- రామనాథ స్వామి ఆలయం, మధురై- మీనాక్షి అమ్మ వారు, కన్యాకుమారి- కుమారి అమ్మన్ ఆలయం, వివేకానంద రాక్ మెమొరియల్‌ను సందర్శించవచ్చు.తిరువనంతపురంలో అనంత పద్మనాభస్వామి ఆలయం, తిరుచ్చిలో శ్రీరంగనాథ స్వామి దేవస్థానం, తంజావూరులో బృహదీశ్వర ఆలయాలను దర్శించే వీలుందీ టూర్ ప్యాకేజీ ద్వారా. తంజావూరుతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. అక్కడి నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,700 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,700 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. స్టాండర్డ్ కేటగిరీలో పెద్దలకు 22,900, పిల్లలకు 21,700 రూపాయలు, కంఫర్ట్ కేటగిరీలో పెద్దలకు 29,900, పిల్లలకు 28,400 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.

# భూవివాదం.. కొనసాగిన బీజేపీ నాయకుల నిర్బంధాలు.. పార్లమెంట్ లో చర్చ, లేటెస్ట్ అప్డేట్స్

**హైదరాబాద్ :**హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూ వివాదం రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసిన విషయం తెలిసిందే. ఆదివారం నాడు ఉగాది పండుగ రోజున వందల సంఖ్యలో పోలీసులు క్యాంపస్ లోకి ప్రవేశించి జెసిబిలతో భూములను చదును చేయడంతో రగడ మొదలైంది.ప్రస్తుతం ఈ వ్యవహారంపైన మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుబాటులో ఉన్న మంత్రులతో... పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమావేశం అయ్యారు. అయితే ఈ భేటీలో భూముల వ్యవహారం, తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక పార్లమెంట్ లో కూడా హెచ్ సీయూ భూముల వివాదంపై చర్చ జరుగుతుంది. నేడు రాజ్యసభ జీరో అవర్ లో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ అంశాన్ని చర్చకు తీసుకువచ్చారు.ఆ భూముల వేలం ఆపాలని ఆయన కోరారు. అరుదైన పక్షులు, వృక్ష జాతులు ఉన్నాయని వాటిని కాపాడాలని విజ్ఞప్తి



చేశారు. ఉగాది పండుగ నాడు అర్ధరాత్రి హెచ్ సీయూ భూముల్లో బుల్డోజర్ లు నడిచా యని పేర్కొన్నారు. భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు యుద్ధం ప్రకటిం చారని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కొనసాగటం లేదని, రాహుల్, రేవంత్ రాజ్యాంగం కొనసా గుతు ందని అన్నారు. ఉచిత పథకాల అమలు కోసం భూములను అమ్మొద్దని ఆయన సూచించారు.ఇదిలా ఉంటే ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములను సందర్శించేందుకు సిద్ధం అయిన నాయకులను పోలీసులు నిర్బంధించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం సమీపంలోని ఈ 400 ఎకరాల భూములను అమ్మకానికి పెట్టె ఉద్దేశ్యంతో ప్రభుత్వ అధికారులు చదును చేసే పనులను చేపట్టారు. భూవివాదం నేపథ్యంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించేందుకు బయల్దేరిన బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పలువురు గృహ నిర్బంధం హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డగించారు. హెచ్‌సీయూ సందర్శనకు పిలుపునిచ్చిన బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. వివిధ జిల్లాల నుంచి హెచ్‌సీయూ సందర్శనకు బయల్దేరిన పలు యువజన, విద్యార్థి విభాగాల నాయకులను కూడా పోలీసులు ఎక్కడిక్కడే అడ్డుకున్నారు.ప్రభుత్వ తీరుపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఆగ్రహంకాగా, ప్రభుత్వ తీరును రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. బుల్డోజర్లను వాడి భూములను చదును చేయటం వల్ల అక్కడి జీవావరణం దెబ్బ తింటోందని, ఈ విషయమై ప్రభుత్వం ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తోందనీ ఆయన ఆరోపించారు. ఈ భూముల వేలం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.ఉస్మానియా యూనివర్సిటీలోనూ విద్యార్థుల ఆందోళన
ఈ భూములపై హైకోర్టులో కేసు కూడా విచారణలో ఉందని, భూములను కాపాడాలంటూ... ఉస్మానియా యూనివర్శిటీలో విద్యార్థి సంఘాల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. హైదరాబాద్ యూనివర్శిటీలో భూములను పరిరక్షించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. భూములతో పాటు అక్కడి వన్య ప్రాణులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణాలో మూడునెలలు భానుడి భగభగలు..
## నేటినుండి వరుణుడి పలకరింపులు

**అమరావతి:**మార్చి నెలలోనే ఎండలు నిప్పుల కుంపటిని తలపించాయి. ప్రస్తుతం ఏప్రిల్ మాసంలో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. అంతేకాదు తెలంగాణ రాష్ట్రంలో వడగాలులు ఎక్కువగా కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.మూడునెలలు తీవ్ర వడగాలులకు అవకాశం రాబోయే మూడు నెలల పాటు అనేక ప్రాంతాలలో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, సాధారణం కంటే రెండు నుంచి మూడు నాలుగు రోజులపాటు ఎక్కువగా వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. కనుక మూడు నెలలు ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. సహజ ంగా ఈ మూడు నెలలలో నాలుగు నుంచి ఏడు రోజుల వరకు వడగా లులు నమోదు అవుతాయి కానీ ఈసారి ఇవి మరిన్ని రోజులు కొన సాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఇదే సమ యంలో మూడు నెలల నిప్పుల కుంపటికి ముందు రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ వెల్లడిం చింది.వడగళ్ళ వానలు పడే చాన్స్‌రాష్ట్రంలోని పలు జిల్లాలలో ఈ రోజు నుంచి మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.కొన్ని జిల్లాలలో వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. నేడు, రేపు, ఎల్లుండి చాలా ప్రాంతాలలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.



గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు నమోదు అవుతాయని పేర్కొంది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, వనపర్తి, గద్వాల, వికారాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్,
నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాల ప్రజలు, రైతాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# విజయవాడ,నెల్లూరు,గూడూరు ప్రయాణికులకు రైల్వే అలర్ట్



**విజయవాడ :**దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ, నెల్లూరు, గూడూరు స్టేషన్ల గుండా రాకపో కలు సాగించే ప్రయా ణికులకు అధి కారులు తాజాగా ఓ అలర్ట్ ఇచ్చారు. ఈ మూడు స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగించే మూడు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేశారు. వీటిని ఏయే తేదీల్లో రద్దు చేశారన్న వివరా లను కూడా వెల్లడించారు. కాబట్టి ఆయా స్టేషన్లలో ఈ రైళ్లను ఎక్కాలనుకునే వారు తమ ప్రయాణాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.ఈ నెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ విజయవాడ-గూడూరు మధ్య రాకపోకలు సాగించే 67225 నంబర్ రైలును రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అలాగే గూడూరు నుంచి విజయవాడకు వెళ్లే 67226 నంబర్ రైలును ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకూ రద్దు చేశారు. అలాగే నెల్లూరు నుంచి విజయ వాడకు ఈ నెల 8వ తేదీన ప్రయాణించే 17259 నంబర్ రైలును కూడా రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.విజయవాడ డివిజన్ పరిధిలోని గూడూరు-ఒంగోలు సెక్షన్ లో ఉన్న టంగుటూరు స్టేషన్ వద్ద నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా ఈ మూడు రైళ్ల రాకపోకల్ని తాత్కాలికంగా రద్దు చేశారు. ఇందులో పేర్కొన్న తేదీల తర్వాత ఆయా రైళ్లు తిరిగి యథావిధిగా రాకపోకలు సాగించబోతున్నాయి. కాబట్టి ఈ స్టేషన్ల నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులు ఈ మేరకు అలర్ట్ ను గమనించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.

# విద్యార్థి తండ్రితో అక్రమ సంబంధం టీచర్ అరెస్ట్



**బెంగళూరు:**ఓ విద్యార్థి తండ్రితో ఆ స్కూలు టీచర్ (25) అక్రమ సంబంధం నడిపిన ఘటన తెరపైకి వచ్చింది. అంతవరకూ ఒకెత్తు అయితే... ఈ సమయంలో వారిద్దరి మధ్య జరిగిన ఫోన్ కాల్స్, వాట్సప్ చాటింగ్, పర్సనల్ ఫోటోలతో బ్లాక్ మెయిల్ చేయాలని ఫిక్సై.. మరొ ఇద్దరి సహకారంతో ఆమె ఆ పనికి పూనుకున్నారు. ప్రస్తుతం వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అవును... బెంగళూరులో ఒక విద్యార్థిని పేరెంట్ ను బ్లాక్ మెయిల్ చేసి డబ్బు వసూలు చేసిన ఆరోపణలపై ఓ టీచర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో ఫోటోలు, వీడియోలతో రూ.20 లక్షలు డిమాండ్ చేశారనే ఆరోపణలపై పాతికేళ్ల టీచర్ తో పాటు మరో ఇద్దరిని బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. పశ్చిమ బెంగళూరు పరిసరాల్లో ఓ వ్యాపారి తన భార్య, ముగ్గురు కుమార్తెలతో నివసిస్తున్నారు. ఈ క్రమంలో 2023లో తన చిన్న బిడ్డను స్కూల్ లో చేర్పించాలని నిర్ణయించారు. ఈ అడ్మిషన్ ప్రక్రియ సమయంలో అతనికి ఓ టీచర్ పరిచయం అయ్యారు. ఈ క్రమంలో ఫోన్ నెంబర్లు మార్చుకుని టచ్ లోకి వెళ్లారు!

ఈ క్రమంలో ప్రత్యేక సిమ్ కార్డులతో ఫోన్ లో మెసేజ్ ల దగ్గర నుంచి ఫోటోలు షేర్ చేసుకోవడంతో పాటు వీడియో కాల్స్ మాట్లాడుకోవడం, పర్సనల్ మీటింగ్స్ వరకూ వెళ్లింది వ్యవహారం! ఈ క్రమంలో సదరు టీచర్.. ఆ విద్యార్థి తండ్రి నుంచి రూ.4 లక్షలు బలవంతంగా వసూలు చేశారు. ఆ తర్వాత జనవరిలో రూ.15 లక్షలు డిమాండ్ చేశారు.ఈ సమయంలో సదరు టీచర్ కు గణేష్, సాగర్ అనే ఇద్దరు వ్యక్తులు సహకరించారు. ఈ క్రమంలో... ఆ విద్యార్థి తండ్రి వ్యాపారంలో ఒడిదుడుకులు ఎదురవ్వడంతో తన కుటుంబాన్ని గుజరాత్ కు మార్చాలని నిర్ణయించుకున్నారు. దీంతో.. పిల్లల టీసీ ల కోసం స్కూల్ కి వెళ్లగా.. టీచర్ తో పాటూ గణేష్, సాగర్ లు అతనికి ప్రైవేటు ఫోటోలు చూపించి బెదిరింపులకు దిగారు.తాము అడిగిన మొత్తం ఇవ్వకపోతే ఈ ఫోటోలు మీ కుటుంబ సభ్యులకు చూపిస్తామని అన్నారు. ఈ సమయంలోనే.. వారు డిమాండ్ చేసినంత సొమ్ము ఇవ్వలేనని.. రూ.15 లక్షలు మాత్రం ఇవ్వగలనని చెప్పి ఒప్పించారు. ఈ క్రమంలోనే.. తొలుత రూ.1.9 లక్షలు బదిలీ చేశారు. ఈ క్రమంలో మార్చి 17న టీచర్ మరోసారి కాల్ చేసి, చెల్లింపుల విషయాన్ని గుర్తు చేసింది.ఈ సందర్భంగా.. మాజీ పోలీసు అధికారికి రూ.5 లక్షలు, గణేష్, సాగర్ లు ఒక్కొక్కరికీ రూ.1 లక్ష, మిగిలిన రూ.8 లక్షలు తనకు ఇవ్వాలని ఆమె తెల్లిపింది. దీంతో... ఈ టార్చర్ భరించలేకపోయారో ఏమో కానీ.. విద్యార్థి తండ్రి పోలీసులను ఆశ్రయించారు. దీంతో... రంగంలోకి దిగిన పోలీసులు ఆ టీచర్ తో పాటు గణేష్, సాగర్ లను అరెస్ట్ చేసి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించారు!

# ఏపీలో కొత్త రేషన్ కార్డుల జారీపై సర్కార్ కీలక ప్రకటన



**అమరావతి:**ఏపీలో కొత్త రేషన్ కార్డులపై ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత లబ్దిదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల జారీపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం నడుస్తున్న ఈ-కేవైసీ ప్రక్రియ తర్వాత రేషన్ కార్డుల జారీ ఎప్పుడూ చేస్తారన్న దానిపై ఆయన క్లారిటీ ఇచ్చేసారు. దీంతో లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల్ని మే నెల నుంచి జారీ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ఇవాళ స్పష్టంగా ప్రకటించారు. మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ ప్రక్రియ ముగుస్తున్నందున .. ఆ వెంటనే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభిస్తామన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో వీటిని జారీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.మరోవైపు రాష్ట్రంలో కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల పేర్ల జోడింపులు, తొలగింపులు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు కూడా ఇవ్వబోతున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అలాగే క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని ఆయన వెల్లడించారు. అలాగే ఈసారి రేషన్ కార్డులపై ఎవరీ బొమ్మలూ ఉండవని మంత్రి క్లారిటీ ఇచ్చారు. మొత్తం మీద రాష్ట్రంలో ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలన్న దానిపై ప్రభుత్వానికి క్లారిటీ వస్తుందని మంత్రి తెలిపారు.

# ఆర్ ఆర్ ఆర్ టార్చర్ కేసులో డాక్టర్‌కు షాక్ సుప్రీం ఫైర్

**అమరావతి:**ఏపీ అసెంబ్లీ ఉప సభాపతి, మాజీ ఎంపీ రఘురామకృష్ణరాజు..కేర్ ఫ్ ఆర్ ఆర్ ఆర్.. ను వైసీపీ హయాంలో టార్చర్ చేసి.. ఆయనను హత్య చేసే ప్రయత్నం చేశారన్న ఫిర్యాదుపై ఏపీ సీఐడీ అధికారులు విచారణ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో అప్పటి వైసీపీ ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు.. సీఐడీ చీఫ్ సునీల్ కుమార్.. ఆర్ ఆర్ ఆర్‌ను స్టేషన్‌లో పెట్టి చితక్కొట్టేశారని.. చంపేయలని చూశారన్న ఫిర్యాదుపై కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని విచారణ చేయిస్తోంది.ఈ క్రమంలో ఆనాడు ఆర్ ఆర్ ఆర్‌ను సీఐడీ అధికారులు చితక్కొట్టేసినా.. ఆయన ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని.. ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని పేర్కొంటూ.. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అప్పటి సూపరింటెండెంట్‌గా పనిచేసిన మహిళా వైద్యురాలు ప్రభావతి సర్టిఫికెట్ ఇచ్చారు. అయితే.. ఇది నకిలీదని.. వైసీపీ నేతల ప్రోద్బలంతోనే ఆమె అలా చేశారని పేర్కొంటూ.. రఘురామ కోర్టుకు ఎక్కడంతో ఆమెను కూడా విచారించేందుకు సీఐడీ అధికారులు రెడీ అయ్యారు.అయితే.. డాక్టర్ ప్రభావతి.. సీఐడీ విచారణకు సహకరించకపోగా.. తాను లేనని సమాధానం చెబుతున్నారు.



దీంతో సీఐడీ అధికారులు ఆమెను అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభావతి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఆమెనే మందలించడం గమనార్హం. సమాజంలో ఉన్న స్థానంలో ఉన్న మీరే.. పోలీసు విచారణకు సహకరించకపోతే ఎలా?అంటూ.. ప్రశ్నించింది.ఈ నెల 7, 8 తేదీల్లో జరిగే సీఐడీ విచారణకు డాక్టర్ ప్రభావతి తప్పకుండా హాజరు కావాల్సిందేనని సు ప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఈ సందర్భంగా.. పోలీసుల తర ఫున వాదనలు వినిపించిన లూథ్రాను కూడా సుప్రీంకోర్టు వారిం చింది. ప్రతి విషయాన్నీ యాగీ చేయడం కాదని.. ప్రతివా దుల కు కూడా సమయం ఇవ్వాలని సూచించింది.

ప్రభావతిని అరెస్టు చేయకుండా విచారించే మార్గం చూడాలని.. ఆమె కూడా సహ కరించాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ నెల 7, 8 తేదీల్లో ఉద యం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

# మూడునెలలు మండుటెండలే.. కానీ ఈవారం ఏపీలో వర్షాలు

**అమరావతి:**ఏప్రిల్ నెల ప్రారంభమైంది. ఇప్పటికే ఎండలు మండుతున్నాయి. అయితే వచ్చే మూడు నెలలు కూడా ఎండలు విపరీతంగా ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్ జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం పేర్కొంది. అంతేకాదు తూర్పు, మధ్య ప్రాంతాలలో, వాయువ్య రాష్ట్రాలలో ఎక్కువ రోజులు వడగాలులు వీచే అవకాశం ఉందని కూడా హెచ్చరికలు జారీ చేస్తుంది.మూడు నెలలు మంటలేసాధారణం కంటే మించి గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చెబుతోంది. ఒక తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాదు భారతదేశ వ్యాప్తంగా ఈ వేసవిలో పగటి ఉష్ణోగ్రతలు ,రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణాన్ని మించి ఉంటాయని పేర్కొంది. ఈ క్రమంలో విపత్తుల నిర్వహణ సంస్థలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించింది.దక్షిణాది రాష్ట్రాలలో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార?ండ్, బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్ వంటి రాష్ట్రాలలో సగటు కంటే ఎక్కువగా వడగాల్పులు వీస్తాయని ఈ సీజన్లో ప్రతి నెల ఐదు నుండి ఆరు రోజులపాటు తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది.రెండు జిల్లాలు మినహాయించి ఏపీలో అన్ని జిల్లాలలో వడగాలులుఇప్పటికే మార్చి నెలలో అనేక ప్రాంతాలలో 41డిగ్రీలను మించిన ఉష్ణోగ్రతలు నమోదు కాగా, రాబోయే మూడునెలలు భానుడి భగభగలేనని స్పష్టం చేసింది. ఇదిలాఉంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు జిల్లాలు మినహాయించి మిగతా అన్ని జిల్లాలలోనూ వడగాలులకు అవకాశం ఉందని విపత్తు నిర్వహణసంస్థ వెల్లడించింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు అనంతపురం, వైయస్సార్ కడప జిల్లా మినహా మిగిలిన అన్ని జిల్లాలలో వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపినట్టు పేర్కొంది.నేడు పార్వతీపురం మన్యం జిల్లాలో పది మండలాలు, విజయనగరంలో 6 మండలాలు, శ్రీకాకుళంలో ఆరు మండలాలు, అల్లూరి సీతారామరాజులో 3 మండలాలు, తూర్పుగోదావరిలో ఒక మండలంలో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అయితే ఇదే సమయంలో నేటి నుండి శుక్రవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో తేలికపాటి నుండి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.



# భారత్ పై 100 శాతం ప్రతీకార సుంకాలు.. అమెరికా రె'ఢీ'



**అమెరికా:**భారత్‌తో సహా పలు కీలక వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ప్రతీకార సుంకాలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ మేరకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటించనున్నారు. ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండబోవని ఆయన ఇదివరకే స్పష్టం చేశారు. తాజాగా ఈ విషయంపై వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ మాట్లాడారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ ఏకంగా 100 శాతం సుంకాలు విధిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర దేశాలు విధిస్తున్న అధిక సుంకల కారణంగా అమెరికా తన ఉత్పత్తులను ఎగుమతి చేయలేకపోతోందని, అందుకే ఈ చర్యకు ఇదే సరైన సమయమని ఆమె పేర్కొన్నారు.

అమెరికాపై అత్యధికంగా సుంకాలు విధిస్తున్న దేశాల జాబితాను మీడియాకు చూపిస్తూ కరోలిన్ మాట్లాడారు. "కొన్ని దేశాలు చాలా కాలంగా టారిఫ్‌ల రూపంలో మమ్మల్ని పీల్చి పిప్పి చేస్తున్నాయి. ఇవన్నీ అన్యాయమైన వాణిజ్య విధానాలు. ఐరోపా సమాఖ్య మా డెయిరీ ఉత్పత్తులపై 50 శాతం, జపాన్ మా బియ్యంపై 700 శాతం, భారత్ మా వ్యవసాయ ఉత్పత్తులపై 100 శాతం, కెనడా మా బటర్, చీజ్‌పై 300 శాతం టారిఫ్ విధిస్తున్నాయి. దీనివల్ల మా ఉత్పత్తులను ఆయా దేశాల మార్కెట్లకు పంపడం అసాధ్యంగా మారుతోంది. అమెరికన్ల వ్యాపారాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. అందుకే ఈ దేశాలపై ప్రతీకార సుంకాలు విధించడానికి ఇదే సరైన సమయం అని మేము భావిస్తున్నాము" అని ఆమె వివరించారు.అమెరికా అధ్యక్షుడు వాణిజ్య సంబంధాల విషయంలో ఒక చారిత్రాత్మకమైన మార్పు తీసుకురాబోతున్నారని కరోలిన్ తెలిపారు. అమెరికా ప్రజల సంక్షేమం కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నారని, ఈ నిర్ణయాలు బుధవారం (ఏప్రిల్ 2) నుంచి అమల్లోకి వస్తాయని ఆమె స్పష్టం చేశారు. అంతకుముందు అధ్యక్షుడు ట్రంప్ కూడా ఈ విషయంపై స్పందించారు. "పరస్పర ప్రతీకార సుంకల విషయంలో మేము ఒక శాశ్వతమైన నిర్ణయం తీసుకోబోతున్నాము. ఇది మా దేశానికి ఒక భారీ గేమ్ ఛేంజర్ అవుతుంది" అని ఆయన అన్నారు.అంతేకాకుండా తమ ప్రతీకార సుంకాలు ప్రపంచంలోని అన్ని దేశాలపైనా ఉంటాయని ట్రంప్ తేల్చిచెప్పారు. "చాలా సంవత్సరాలుగా మేము ప్రపంచ దేశాలతో ఉదారంగా వ్యవహరించాము. కానీ చరిత్రలో ఏ దేశాన్నీ దోచుకోనంతగా అవి అమెరికాను దోచుకున్నాయి. వాణిజ్య విధానాల విషయంలో కొన్నిసార్లు అమెరికా యొక్క మిత్ర దేశాలు కూడా శత్రువుల కంటే దారుణంగా ప్రవర్తించాయి. దశాబ్దాలుగా వారు మనపై విధించిన, వివిధ పేర్లతో దోచుకున్న దానికంటే ప్రస్తుతం అగ్రరాజ్యం ఇతర దేశాలపై విధిస్తున్న సుంకాలు చాలా తక్కువ" అని అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు.మొత్తానికి అమెరికా తన వాణిజ్య భాగస్వాములపై, ముఖ్యంగా భారత్ వంటి దేశాలపై ప్రతీకార చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ ప్రకటనలు స్పష్టం చేస్తున్నాయి. ఏప్రిల్ 2న వెలువడే తుది నిర్ణయం ప్రపంచ వాణిజ్య సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# ఏపీ ఇంటర్ ఫలితాల విడుదల అప్పుడే-వాట్సాప్ లోనే



**అమరావతి:**ఏపీలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనం చురుగ్గా నిర్వహిస్తున్న ఇంటర్ బోర్డు.. త్వరలో ఫలితాల విడుదలకు సిద్ధమవుతోంది. దీనికి సంబం ధించిన కీలక వివరాలను ఇంటర్ బోర్డు అధికా రులు వెల్లడించారు. ఇందులో ఇంటర్ ఫలితాలు ఎప్పుడు విడుదల కాబోతున్నాయి, ఎక్కడ వీటిని తెలుసుకోవచ్చనే వివరాలు ఉన్నాయి.ఇంటర్ మీడియట్ పరీక్ష తొలి, ద్వితీయ ఏడాది పరీక్షలు రాసిన అభ్యర్థులు ఈసారి వాట్సాప్ లోనే ఫలితాలు చూసుకునేందుకు అధికారులు వీలు కల్పించారు. ఇప్పటికే అన్ని పరీక్షల ఫలితాలను వాట్సాప్ లోనే విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఇంటర్ ఫలితాలను కూడా ఇదే విధానంలో విడుదల చేయబోతున్నారు.

# నోబెల్ ప్రైజ్ రేసులో జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్.. నామినేషన్ వెనుక ఎవరున్నారు



**పాకిస్తాన్:**పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారాలలో ఒకటైన నోబెల్ బహుమతికి నామినేట్ అయ్యారు. శాంతి రంగంలో ఆయన చేసిన కృషికి గానూ ఇమ్రాన్ ఖాన్ పేరును నోబెల్ శాంతి బహుమతి కోసం ప్రతిపాదించారు. దక్షిణ ఆసియాలో శాంతిని ప్రోత్సహించడానికి, ప్రజాస్వామ్యం, మానవ హక్కుల కోసం ఆయన చేసిన కృషికి ఈ నామినేషన్ లభించింది. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ 2022 నుంచి అవినీతి కేసులో పాకిస్తాన్ లో జైలు జీవితం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో నోబెల్ బహుమతికి వ్యక్తులను ఎవరు నామినేట్ చేస్తారు? దాని ఎంపిక ప్రక్రియ ఏమిటి? ఈ సంవత్సరం ఎంత మంది నామినేట్ అయ్యారు లాంటి ప్రశ్నలు చాలా మంది మదిలో తలెత్తుతున్నాయి. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఈ కథనంలో తెలుసుకుందాం.ఈ ఏడాది నామినేట్ అయిన వాళ్లునోబెల్ బహుమతి 2025 కోసం నామినేషన్ల చివరి తేదీ జనవరి 31. ఈసారి 338 మందిని నామినేట్ చేసినట్లు నోబెల్ ప్రైజ్ అందించచే సంస్థ తెలిపింది. వీరిలో 244 మంది వ్యక్తులు కాగా, 94 సంస్థలు ఉన్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం నామినేషన్లు భారీగా పెరిగాయని ఆ సంస్థ పేర్కొంది. 2024లో 286 మంది నామినేట్ అయ్యారు. అత్యధికంగా 2016లో 376 నామినేషన్లు వచ్చాయి. నామినేషన్లలో వచ్చిన పేర్లన్నింటినీ సంస్థ గోప్యంగా ఉంచుతుంది. తదుపరి 50 ఏళ్ల వరకు వాటిని బహిర్గతం చేయదు.ఇలా ఉంటుంది పూర్తి ప్రక్రియనోబెల్ బహుమతి కోసం నామినేషన్ ప్రక్రియ సెప్టెంబర్‌లోనే మొదలవుతుంది. నోబెల్ బహుమతికి నామినేషన్ దాని ప్రమా ణాలను పూర్తి చేసే వ్యక్తి మాత్రమే చేయగలరు.

# బ్లూ మీడియాపై నిప్పులు చెరిగిన జనసేన మండల అధ్యక్షులు రాజేంద్ర

**గోపాలపురం :** జనసేన పార్టీ నాయకులపై అసత్య ప్రచారాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని జనసేన మండల పార్టీ అధ్యక్షులు పోల్నాటి రాజేంద్ర హెచ్చరించారు.మంగళవారం మండలంలోని జనసేన పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షులు పోల్నాటి. రాజేంద్రప్రసాద్ పాత్రికేయులతో మాట్లాడుతూ. పవన్ కళ్యాణ్ ఆశయ స్ఫూర్తితోజనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అవినీతి రహిత సమాజం కోసం కృషి చేస్తున్నారని,అన్నారు. జనసేన పార్టీలో నిస్వార్థంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటూ, తన దైన శైలిలో అనేక సేవలు అందిస్తూ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పై అసత్య ప్రచారం చేయడం తగదని పాత్రికేయులకు హితవుపలికారు. సత్య అసత్యాలను తెలుసుకుని న్యూస్ వేయాలని, జనసేన నాయకుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా న్యూస్ రాయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. నల్లజర్ల మండలంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేస్తే కూటమి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు సమస్యపై, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠినంగా శిక్షించాలని మాట్లాడితే, ఆయనపై తప్పుడు రాతలు రాశారని,



పలు పత్రికలను విమర్శించారు.గత సెప్టెంబర్ లో విజయవాడ లో వచ్చిన వరదలకు పార్టీ పిలుపుమేరకు, ముందు ద ఫాలో వరద బాధితులకు ఆహార పొట్లాలు, వాటర్ ప్యాకెట్లు అందించ డం జరిగిందని అన్నారు. అనంతరం బాధితులకు బియ్యం సేకరించాలని సదువు దేశంతో గోపాలపురం నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు విజయవాడలో వరద బాధితులకు ఆహారాన్ని అందించే ఉద్దేశంతో ఆయన అంకిత భావంతో ఇంటింటికి తిరిగి,బియ్యం సేకరించడం జరిగిందని అన్నారు.జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వరద బాధితులకు అందించాలని అనుకున్నాం. కానీ అనివర్య కారణాలవల్ల అందించలేకపోవడానికి ఎంతగానో చిందిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ పిలుపు మరకు ఇంటింటికి తిరిగి 40 టన్నుల బియ్యాన్ని సేకరించినట్లు తెలిపారు. ప్రభుత్వం బియ్యం అవసరం లేదు. అన్ని సర్దుకున్నాయని తెలపడంతో ఆ బియ్యం స్టోరేజ్ లో ఉన్నాయని అన్నారు.బియ్యం విషయంపై జనసేన పార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడి పోలవరంలో వరదలు రావడంతో ఎమ్మెల్యే సిరి బాలరాజును సంప్రదించగా పోలవరం నియోజకవర్గంలో బియ్యం పంచడానికి, సిద్ధపడగా కుకునూరులో కూడా ఇబ్బందులేదని తెలపడంతో ఆ బియ్యం మిగిలిపోయాయని అన్నారు. జనసేన పార్టీ పెద్దల అనుమతితో ఆ బియ్యాన్ని చేపల చెరువుల యజమానికి, సుమారు10 లక్షల అరవై వేల రూపాయలకు బియ్యాన్ని అమ్మినట్లు తెలిపారు. ఆ అమౌంట్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా సీఎం సహాయ నిధికి అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పోసిన గణపతి వడ్డీ రామలీలధర్, పగడాల రాంబాబు, ఉమామహేశ్వరరావు, టి నరేంద్ర, సత్యనారాయణ, జనసైనికులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి నా లక్ష్యం ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం :** ప్రజా సేవే పరమావధిగా సొంత నిధులతో, ప్రభుత్వ ఆసుపత్రిలోఅభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే సొంత నిధులతో లక్ష 75 వేల రూపాయలు విలువగల, ఏసీలు, ఆధునిక సౌకర్యాలు అందజేయడం అభినందనీయం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని గోపాలపురం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా రూపొందిస్తానని ఎమ్మెల్యే మద్దిపాటి అన్నారు.ప్రజా సంక్షేమం కోసం ప్రజాసేవ పరమావధిగా భావిస్తూ, తన సొంత నిధులతో రాజకీయాలలో సరికొత్త కోణాన్ని ప్రతిబింబిస్తూ, తన జీతంతో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మహిళ వార్డులలో రెండు ఏసీలు, పురుషుల వార్డులో ఒక ఏసీ ఏర్పాటు చేయడం,ప్రజారోగ్య పరిరక్షణకు, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తీసుకున్న నిర్ణయానికి ఆయన ప్రజా సేవకు



నిదర్శనమని, ఉదారత, సేవ గుణంతో పలువురికి మార్గదర్శకం కావాలని, పలువురు మండల సీనియర్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళ టిడిపి అధ్యక్షురాలు కాకర్ల రామ తులసి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హెుతా రాజబాబు, ఈలి శరత్ బాబు, కొర్లపాటి



రాము, జేష్ఠ శ్రీనివాసరావు, కాట్రగడ్డ సురేష్, జేష్ఠ శ్రీధర్, కూనపోం.ప్రసాద్ బాబు, భూరెడ్డి వాసు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఎమ్ జన్మాన్ గృహాలకు గ్రౌండింగ్ వేగవంతం చేయండి..

**అరకు నియోజకవర్గం కన్వీనర్ శెట్టి రాజు..**



**అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద చేడుతున్న గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని,నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని బి జే పి అరకు నియోజకవర్గం కన్వీనర్ శెట్టి రాజు ఇంజనీర్లను,అధికారులను హెచ్చరించారు. అనంత గిరి మండలంలోని పీఎం జన్మన్ కింద నిర్మించిన గృహాలను మంగళవారం ఆయన పరిశీ లించారు.907 గృహాలకు 545 గృహాలు మాత్రమే పనులు ప్రారంభం కావడంపై ఆరా తీశారు. మిగిలిన గృహాలు త్వరితగతిన పూర్తి చేయాలని,అలసత్వం వహిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా 11 మండల్లాల్లో మొత్తం 31343 గృహలకు17242 గ్రౌండింగ్ చేసి 55% మాత్రమే అవ్వడం పై కలెక్టర్ స్పందించి త్వరగా పను లు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.గృహ నిర్మాణాల వల్ల వలసలు వెళ్లకుండా గ్రామం లోనే పనులు లభిస్తాయని కూలీలకు,మేస్త్రీలకు ఇదొక సదవకాశమని వివరించారు.ఈ కార్యక్ర మంలో బిజేపి అనంతగిరి మండల అధ్యక్షులు సోమరాజు,కార్యవర్గ సభ్యులు పాల్గున్నారు.

# జివిఎంసి 14వ వార్డు లో ఎన్టీఆర్ భరోషా పెంక్షన్లు పంపిణీ

**విశాఖ బ్యూరో::**జివిఎంసి పద్నాలుగవ వార్డు పరిది సీతమ్మ దారలొ ఆ వార్డు జనసెన అధ్యక్షుడు ఇజ్జవరపు క్రిష్ణ చేతులమీదుగా మంగళవారం ఎన్టీఆర్ భరోషా పెంక్షన్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందె విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు, కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# 2025-26 ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఉపాధి పథకం కింద 34 కోట్లతో అభివృద్ధి పనులు.....

**ప్రభుత్వ విప్ దివ్య.**



**కోటనందూరు:**కాకినాడ జిల్లా ,తుని నియోజకవర్గంలో పరిధిలో 2025బి26 ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఉపాధి పథకం కింద 34 కోట్లు రూపాయలతో అభివృద్ధి పనులు చేపడతామని ప్రభుత్వ విఫ్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఒక ప్రకటనలో తెలిపారు.జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలీకి 300దరోజులు పనిదినాలు కల్పించడం జరుగుతుందని,ఇందు కోసం 11.35 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు ఇందులో భాగంగా కోటనందూరుమండలంలో 266 తొండంగి మండలంలో 48 తుని మండలంలో 248 ఎన్ఆర్జీఎస్ పథకం కింద చేపట్టి సాగునీటి కాల్వలు, సేద్యపు నీటి చెరువులను అభివృద్ధి పరుస్తామన్నారు.. అదేవిధంగా పనులకు గాను 33.43కోట్లు సిమెంట్ రోడ్లు, క్యాటిల్ షెడ్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. 29.33 కోట్లతో 20.99 కిలో మీటర్ల మేర సీసీ రోడ్లు 4.10 కోట్లతో 205 క్యాటిల్ షెడ్లు నిర్మిస్తామన్నారు

# యానాం అక్రమ డీజిల్ ఆంధ్రకు కోట్ల నష్టం



**అమలాపురం :**డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ ని కోనసీమ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కలిసి విజ్ఞప్తిని చేశారు. యానాం నుండి అక్రమంగా వస్తున్న డీజిల్ ఆయిల్ వలన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి రావలసిన టాక్స్ కొన్ని కోట్ల రూపాయలు నష్టం గూర్చి వివరించారు.కోనసీమ జిల్లాలో ఉన్న కన్స్యూమర్ బంక్ ల పేరుతో అక్రమ ఆయిల్ అమ్మకాలు గూర్చికేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి కి పిర్యాదు చేయుట కొరకు అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ సభ్యులు కుసుమ అనీల్ కుమార్, సునీల్ కుమార్, తాతబాబు, సుధీర్ రాజు, సురేష్, విశ్వేశ్వరావు, రత్నాకర్, చిట్టిబాబు, శరత్ తదితరులు పాల్గొన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# పెన్షన్లను అందజేసిన మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు



**చిలకలూరిపేట :**పట్టణంలోని మంగళవారం 23,25 వార్డుల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్ద కు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసి లబ్ధిదారులు పడుతు న్నటువంటి ఇబ్బందులు వారి యోగక్షేమాలు గురించి తెలుసుకున్నారు. కాలనీలో త్రాగునీటి ఇబ్బందులు, పారిశుధ్య పనుల నిర్వహణ గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు,స్థానికులు నీటి సరఫరా సమస్యను కమిషనర్ దృష్టికి తేవడంతో ఇటీవల పైపు లైన్ మరమ్మతుల కారణంగా మంచినీటి సరఫరా లో 4,నుంచి 5 రోజులు ప్రజలకు అసౌకర్యం కలిగిందని, ఎక్కడైనా గానీ పైపు లైన్ల్ మరమ్మతులు పూర్తి అయిన వెంటనే యధావిధిగా మంచి నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు,ఎక్కడైనా గానీ పైప్ లైన్ లీకులు ఏర్పడినట్లయితే వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలనపై నవోదయం.2.0. కార్యక్రమం.

**చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్..**



**చింతలపూడి:-**చింతలపూడి మార్కెట్ యార్డ్ నందు నాలుగు మండలాల ఎక్సైజ్ పోలీస్,ఎంపీడీవో తహసీల్దార్, సచివాలయ మహిళా పోలీసులు,వ్యాపారస్తులతో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలోని ఎక్కడ సారా కనపడకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. సారా తయారీకి ఎవరైనా బెల్లం అమ్మిన వారిపై కూడా కఠినచర్యలు తప్పవని అన్నారు.యువకులను మత్తు పదార్థాలు అలవాటు కానివ్వకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్క అధికారిపై ఉందని ఎమ్మెల్యే అన్నారు.

# మానవత్వం చాటి చూపిన శ్రీ వీరేశ్వర పెయింటింగ్ యూనియన్

**అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం**

**ముమ్మిడివరం :**ఇటీ వల వివిధ కారణాలతో మృతి చెంది ఇంటి పెద్ద దిక్కు కోల్పో యిన కుటుంబాలకు అండగా నిలిచింది. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకుంది.మన యూనియన్ సభ్యులు ఐనటువంటి పంపానీ నాగేశ్వరావు కరోనా టైమ్లో కాలం చేసివు న్నారు.వారి కుటుంబానికి సం ఘం తరుపున 5వేలు రూపా యలు ఇవ్వటం జరిగింది.. అలాగే మన యూనియన్ సభ్యులు ఐనటువంటి కముజు నాగేశ్వరావు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మరణించడం జరిగింది. ఆయ నకు భార్య ఇద్దరు కుమా ర్తెలు. తల్లి మెంటల్లి రిటైర్డ్ ఐనా ఒక చెల్లి వున్నారు. కుటుంబ పెద్ద దిక్కుగా ఉన్నటువంటి ఆయన లేకపోవడం ఆ కుటుంబానికి ఎంతో తీరని లోటు.మరి ఆ కుటుంబానికి మన సంఘం తరుపున 15000రూపాయలు ఇవ్వటం జరిగింది.మరి కొత్త సంఘాలు ఎన్ని ఏర్పాటు ఐనప్పటికి మన వీరేశ్వర పెయింటింగ్ యూనియ న్ సంఘం ఎప్పటికి ముందు ఉంటు ఇప్పటికి సుమారు 8 కుటుంబాలకు సాయం అందించ టం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కాంద్రేగులవెంకటరమణ.వైస్ ప్రెసిడెంట్ దుగ్గుదుర్తి వెంకటేష్,సెక్రటరీ చింతకింద రామకృష్ణ జాయింట్ సెక్రటరీ లంక చిన్న, కోశాధికారి గుత్తుల నాగేంద్ర,సంఘ మెంబర్లు పాల్గొన్నారు.ఈ విధంగా యూనియన్ లో వున్నా ప్రతి సభ్యుడు క్రమం తప్పకుండ ప్రతి నెల మీటింగ్ హాజరు అయ్యి సంఘాన్ని విజయపదం లో నడిపిస్తూ ముందుకు తీకెళ్ళావాలిసిందిగా కోరుచున్నాము.



# శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సేవా తత్పరులకు సత్కారం...

**భీమవరం:** విశ్వవాసు నామ సంవత్సర ఉగాది వేడుకలు పురస్కరిం చుకొని శ్రీ విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం చెందిన ఎంతో మంది విద్యార్థులను బాడీ బిల్డింగ్ వైపు నందు శిక్షణఇచ్చి ఎంతో మంది విద్యార్థుల భవి ష్యత్తుకు బంగారు బాట వేసిన సేవాతత్పరులు జిమ్ ఫిట్నెస్ ట్రైనర్ ముదిగి గణేష్ (చిన్న) మరియు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాళీ చరణ్ శ్రీ విజ్ఞాన వేదిక సేవాతత్పరులు చెరుకువాడ రంగసాయి అధ్యక్షతన ఘనంగా సత్కరించారు అనంతరం శ్రీ విజ్ఞాన వేదిక ఉగాది పురస్కార జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలోటిడిపి రాజ్యసభ మాజీఎంపీతోటసీతారామలక్ష్మి, ఏఎస్ఎన్ బ్లడ్ బ్యాంక్ ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు



# జివిఎంసి 90వ వార్డులో ఎన్టీఆర్ భరోషా పెంక్షన్లు పంపిణీ



**గోపాలపట్నం::** గ్రేటర్ విశాఖ పరిది 90వ వార్డులో ఎన్టీఆర్ భరోషా పెంక్షన్లు మంగళవారం ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకా లు అందిచటమె కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు, పెంక్షన్లు అందని అర్హులైన వారు ఎవరైనా ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు, కార్యక్రమంలో మోర్య సింహ, వార్డు కార్పోరేటర్ బొమ్మిడి రమణ,నరవ అనూష, యలమంచిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పట్టాభిషేకం

**- పేదరికం నిర్మూలన దిశగా నారా లోకేష్ అడుగులు.**
**- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేష్.**
**- నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల.**
**- మొదటి దశ లో మూడు వేల పట్టాల పంపిణి కి రంగం సిద్ధం.**
**- మన ఇల్లు - మన లోకేష్ పేరుతో ఏప్రిల్ మూడు నుండి పట్టాల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం.**

**మంగళగిరి:**లోకేష్ హామీ ఇస్తే నెరవేరినట్టే.. మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. ఎంతో మంది నాయకులు హామీ ఇచ్చారు కానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం చేస్తూ నారా లోకేష్ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీ తో మంగళగిరి ప్రజలు నారా లోకేష్ ను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుండే నారా లోకేష్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నో ఏళ్లుగా అపరి ష్కృతంగా మిగిలిపోయిన సమస్యల పరిష్కారం కోసం పట్టుదల తో పనిచేస్తున్నారు. ఎన్నికల ముందు లోకేష్ ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇల్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు.వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఎంతోమంది నాయకులు వారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో లబ్ది పొందినా ఆ హామీ అమలుకు కనీస కృషి చేసింది లేదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేష్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుండి వివిధ శాఖల తో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇల్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను నారా లోకేష్ స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకోని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు.మొదటి దశలో 3 వేల ఇల్ల పట్టాల పంపిణికి రంగం సిద్ధం చేసారు నారాలోకేష్. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు నారా లోకేష్. పట్టాల పంపిణితో పేదలకు భరోసా లభించనుంది. ఏప్రిల్ 3 న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో అందజేయనున్నారు. నారా లోకేష్ స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు- మన లోకేష్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 తేదీ నుండి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకోని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదిక పై లబ్ధిదారులకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4 న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్దిదారు లకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్దిదారులకు పట్టాలు అంద జేస్తారు, ఏప్రిల్ 8 న రత్నాల చెరువు, మహానాడు-2కు చెందిన లబ్దిదారులకు పట్టాలు అందజేస్తారు, ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్,డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్దిదారులకు, ఏప్రిల్ 12 న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేష్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణికి ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనాయకులు, నారాలోకేష్ భారీ విజయాని కి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

# సమాజ జాగృతంలో జర్నలిస్టులు కీలకం

**సమస్యలు ఎత్తి చూపడమే కాదు..**
**సమాజిక సేవలో ముందుడటం ఆదర్శనీయం**
**జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ**
**అడపా అశోక్‌కుమార్ మిత్రులు పలు సేవా కార్యక్రమాలుగాను ఉత్తమసేవా పురస్కారం అందుకున్న ప్రెస్‌క్లబ్ నాయకులకు సత్కారం..**

**చిలకలూరిపేట :**సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, సమాజంలో మార్పు కోసం ప్రయత్నిస్తునే, సమాజ సమాజిక సేవలో కూడా జర్నలిస్టులు భాగస్వాములు కావడం అభినందనీయమని జనసేనపార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ అన్నారు.పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన ఏపీయూ డబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్‌కుమార్, కార్యదర్శి షేక్ దరియావలి ఉగాది సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు చేతులుగా అందుకున్నారు.ఈ సందర్భంగా మంగళవారం మండలనేని




చరణ్‌తేజ కార్యాలయంలో వీరిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కోట్ల మందిని కదిలించి చైతన్యం చేసే సాధనం జర్నలిజమని,పత్రిక విలేకరులు తమవృత్తిపట్ల వన్నె తెచ్చేవిధంగాపనిచేయాలని సూచించారు.

**సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు పాత్ర కీలకం..**
ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికిను కష్టాలు కూడా లెక్కచేయకుండా పత్రికా ప్రతినిధులు పనిచేయటం స్ఫూర్తిదాయకమని మండలనేని చరణ్‌తేజ అన్నారు.సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు పాత్ర కీలకంగా ఉంటుందని, సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కార మార్గాలు చూపడంతోపాటు,సేవా కార్యక్రమాల్లోనూ తాము సైతం ప్రెస్ క్లబ్ పనిచేయడం ఆదర్శనీయని కొనియాడారు. సమస్యలను వార్తలుగా మలచటమే కాకుండా, సమాజానికి సేవా చేయాలన్న సంకల్పంతో కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ విజయవాడ వరదబాధితులకు సహాయం వరకు అడపా అశోక్‌కుమార్ మిత్రులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. ప్రతి జర్నలిస్టు సామాజిక స్పృహ, సామాజిక బాధ్యత, సామాజిక భద్రత కలిగి ఉండాలన్నారు. జర్నలిస్టులు వారికున్న సమాచారంతో వాస్తవ కథనాలు ఇస్తుంటారని, అధికారులు, ప్రజాప్రతినిధులు పాజిటివ్‌గా తీసుకోవాలన్నారు. వ్యక్తిగత రాగద్వేషాలు పెంచుకోరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో సాక్షిత ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో తోట మల్లికార్జునరావు, శివనారాయణ, జన సైనికులు జాగ్రోద్ స్వామి, గుంజి,దాసరి కొండలరావు,తదితరులు ఉన్నారు.

# మహిళలకు చీరలు పంపిణీ చేసిన:ప్రత్తిపాటి..

**మస్తాన్ వలి నీ అభినందించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి**

**లింగం గుంట్ల:**చిలకలూరిపేట రూరల్ మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు, మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మస్తాన్ వలి ఆధ్వర్యంలో 200 వందల మందికి చీరాల పంపిణీ కార్యక్రమంలో మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని చీరాల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ముందుగా అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలుతెలిపారు. పవిత్రమైన రంజన్



మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించి ఉన్నా దానిలో కొంత పరులకు దాన ధర్మాలు చేయడం వంటి సమాజ హితం కోసం ఎన్నో గొప్ప విషయాలను ముస్లింల పవిత్ర గ్రంథమైన కురాన్ మనకు తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఏ మత గ్రంథమైన చెప్పేది ఒక్కటే మానవ సేవే మాధవ సేవా అని అయితే,రంజన్ మాసంలో పేద ధనిక తార తమ్యం లేకుండా అందరు పండుగ జరుపుకోవాలని సారాంశంను ఖచ్చితంగా రంజాన్ పండుగ సందర్భంగా ఆచరించటం జరుగుతుంది దాంట్లో భాగంగానే ప్రతీ ఏటా యువ నాయకుడైన మన మస్తాన్ వలి పేదలకు తన వంతు సహాయం చేయడం అభినం దనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్ , మునిసిపల్ చైర్మన్ రఫాని , తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా , జవ్వాజి మదన్ , పఠాన్ సమద్ , గంగా శ్రీనివాసరావు , కందుల రమణ ,మద్దుమల రవి,కౌన్సిలర్ మౌలాలి, కోడె మణి, కిషోర్, మరియు మండలం, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పాలన...



**వీరవాసరం మండలంలో రూ 69 లక్షలతో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి....**

**భీమవరం :**గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పాలన అందిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పుల పర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. ఉగాది ఉత్సవాలు



పల్లె పండుగలో భాగంగా వీరవాసరం మండలం లోని పలు గ్రామంలో సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రారం భించారు. నవుదురు గ్రామం లో 36 లక్షలతో 3 సీసీ రోడ్లు, కొణితవాడ గ్రామంలో రూ13 లక్షలతో సీసీ రోడ్డు, ఉత్తర పాలెం గ్రామంలో రూ 10 లక్షలతో సీసీ రోడ్డు, రాయకు దురు గ్రామంలో రూ 10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను సుమారు రూ 69 లక్షలతో రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. అన్ని గ్రామాల్లోనూ సిమెంట్ రోడ్లు వేయిస్తున్నామని, కోట్లాది రూపాయలతో



గ్రామాలను సుందరీకరణ చేశామని అన్నారు. పల్లెల్లో పండుగ వాతావరణం తెచ్చేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆనాడు చంద్రబాబు స్పూర్తితో గ్రామాల్లో రోడ్లు వేశారని, గత జగన్ ప్రభుత్వం రోడ్లు వేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు,ఎంపీపీలు, గ్రామ సర్పంచ్‌లు,ఇన్‌ఛార్జులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో విలియం హార్వే చేసిన సేవలు ఎనలేనివి...



**భీమవరం :** భీమవరంలోని జిల్లా రెడ్ క్రాస్ శాఖ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో విలియం హార్వే జయంతి నిర్వహించారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఎంఎస్ శివరామ బద్రి రాజు మాట్లాడుతూ విలియం హార్వే వైద్య రంగంలో చేసిన అనేక రకాల సేవలు ఎనలేనివని అన్నారు. రక్త ప్రసరణ వ్యవస్థలో ఆయన చేసిన పరిశోధన గురించి తెలియజేశారు. రెడ్ క్రాస్ సీనియర్ లైఫ్ మెంబర్ గోపిశెట్టి మురళీ కృష్ణారావు మాట్లాడుతూ విలియం హార్వే గుండె, మెదడుకి జరిగే రక్త ప్రసరణపై చేసిన పరిశోధనలు ఇప్పటికీ రక్త ప్రసరణ వ్యవస్థకి మూలాలుగా నిలుస్తున్నాయన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రక్తదాతలకి అవశ్యకత నేటి సమాజానికి ఎంతో ముఖ్యమని, ప్రతి శనివారం రక్తదానాన్ని పెంపొందించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ గవర్నమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రెడ్ క్రాస్ సంస్థలో రక్తదానం చేయడం ద్వారా ప్రజలకి మరింత ఉపయోగమని ఇటువంటి అధునాతన రక్తనిధి కేంద్రం మన ప్రాంతంలో ఉండటం ఎంతో మంచిదన్నారు. అనేకసార్లు రక్తదానం చేసిన కొప్పినీడి బాబీని, డిఎన్నార్ కళాశాల ఎన్ సీసీ విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ శీలం మల్లేశ్వరరావు, సిరిగినీడి శ్రీనివాస్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మణి**



**కుప్పం :** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో మంగళ వారం పంపిణీ జరిగింది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలోనే ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలందరికీ పెన్షన్‌లు అందుతున్నాయన్నారు. ఇళ్ల వద్దకేపెన్షన్‌తీసుకున్న లబ్ధిదారులు హర్షంవ్యక్తం చేశారు.

# సాధారణ కాన్పులను ప్రోత్సహించాలి...

**చింతలపూడి ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి...**



**చింతలపూడి:-**సాధారణ కాన్పుల వల్ల తల్లి త్వరగా కోలుకోవడం వలన కాన్పు జరిగిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వొచ్చని చింతలపూడి ఏరియా హాస్పిటల్ సిఎస్‌ఎస్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్ విజయలక్ష్మి తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సాధారణ కాన్పుల వల్ల ఆసుపత్రిలో రెండు లేదా మూడు రోజులు ఉన్నా సరిపోతాయని, అదే సిజేరియన్ కాన్పుల వలన ఆసుపత్రిలో వారం రోజుల వరకు ఉండవలసి వస్తుందని తెలిపారు. సాధారణ కాన్పుల వల్ల తల్లి త్వరగా కోలుకోవడం వలన కాన్పు జరిగిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వచ్చని దానివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది మరియు బిడ్డ శారీరకంగా మానసికంగా బాగా ఎదుగుతారని తెలిపారు. సాధారణ కాన్పు వల్ల తల్లి త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సిజేరియాన్ ఆపరేషన్ వలన అంటువ్యాధులు బ్లీడింగ్ మొదలకు సమస్యలు రావచ్చని తదుపరి కాన్పులలో కూడా సమస్యలు రావచ్చని అందువలన సాధారణ కాన్పులు సిజేరియన్ కాన్పులకంటే మంచిదని పరిస్థితుల్లో బట్టి అవసరం అయితే మాత్రమే సిజేరియన్ ఆపరేషన్ చేయించవలెనని తెలిపారు.

# పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

**ఎమ్మిగనూర్ 32 వ వార్డు నందు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ జయనాగేశ్వర్ రెడ్డి పింఛన్లు అందజేశారు**



**ఎమ్మిగనూరు:** ఎమ్మిగనూరు టౌన్ చిన్ నందు వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యే కి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నేతృత్వంలో టీడీపీ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసమే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీతో రైతులకు మేలు.

**నీటి తోట్టే పనులకు శంకుస్థాపన.**



**కొయ్యూరు:**కొయ్యూరు మండలం కొయ్యూరు గ్రామంలో సర్పంచ్ మాకాడ బాలరా జు, ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు. బిజెపి నాయకుడు మేడిబోయిన చక్రరావు. చేతుల మీదుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా పశువుల త్రాగునీ టి తొట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ..కొయ్యూరు మండలం లో 22 పంచాయతీల్లో ఈ పశువుల నీటి తొట్లను నిర్మిస్తు న్నట్టు ఒక్కో నీటి తొట్టికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 33 వేల రూపాయలు నిధులను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేడి బోయిన సత్తిబాబు,జీలకర్ర శ్రీను,నేమాని సత్య నారాయణ,వంజరి సన్యాసిరావుపంచాయతీ కార్యదర్శినాయుడు,వీఆర్పీ ధమంతి,కృష్ణ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం టిడిపి పార్టీ ఇంచార్జ్. ఎన్.రాఘవేంద్ర రెడ్డి.



**మంత్రాలయం:** మంత్రాలయం మండలం సౌలహళ్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వృద్ధులకు వికలాంగులకు అలాగే పెన్షన్ లబ్ధిదారులకు మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. సచివాలయం సిబ్బందితో పంచాయతీ సెక్రెటరీ గౌతమి కలిసి పెన్షన్ పంపిణీ చేశారు.అనంతరం ఎన్.రాఘవేంద్ర రెడ్డి. మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ చేయడం అనేది లబ్ధిదారులకు ఎంతో సంతోషకరమైన విషయమని,గత వైసిపి పాలనలో ఒకటవ తేదీ ఆదివారం వస్తే మూడో తేదీ పెన్షన్ పంచే వాళ్ళని ఇప్పుడు ఆ సమస్య లేకుండా అధికారులకు ఒక్కరోజే ముందే డబ్బులు అందించి పెన్షన్ పంపిణీ చేసి లబ్ధిదారు కళ్ళలో కూటమి ప్రభుత్వం ఆనందం చూస్తుందని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ ఆర్.లక్ష్మయ్య,జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ ,మాలపల్లి లక్ష్మన్న,మలపల్లి వీరేష్ బోయ శివరాముడు, ఆంజనేయ్య, రమేష్, షాహిద్ అలీ,కమ్మరి ఆంజనేయ్య, పెద్దనరసింహులు, బాషా, రమేష్, లక్ష్మి కాంత్, వీరేష్, మరియు టీడీపీ నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మాహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు భరోసా సబితా ఇంద్రారెడ్డి



**శంకరపట్నం/ఏప్రిల్01:**గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఎర్రమేకల.పద్మమ్మ నగరంలోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నరు,వారికి ఆర్థిక పరమైన ఇబ్బందుల దృష్ట్యా నేనున్నానంటూ మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి చొరవతీసుకుని రూ 2,00,000 LOC అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఏ అవసరం వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ధైర్యం చెప్పారు.వారికి ధన్యవాదాలు తెలిపిన LOC లబ్దిదారు పద్మమ్మ భర్త పర్వతాలు ఈ కార్యక్రమంలో మహేశ్వరం BRS పార్టీ గ్రామ అధ్యక్షులు దుడ్డు క్రిష్ణ యాదయ్య మండలయూత్ ప్రెసిడెంట్దయాలు శ్రీను,మిద్దింటి సురేష్ తెల్జిరి.

# కేశవపట్నం పిహెచ్సీ లో సుఖ ప్రసవం



**శంకరపట్నం/ఏప్రిల్01:**శంకరపట్నం మండల కేంద్రంలో పీహెచ్సీ లో సుఖప్రస వం జరిగిందని మండల వైద్యాధికారి గొట్టే శ్రవణ్ తెలిపారు.మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన చిన్నగంట అనుషకు పురిటి నొప్పులు రావడంతో తన భర్త ఆకయ్య కేశవపట్నం పిహెచ్సికి తీసుకువచ్చారు.పరీక్షించిన పీ హెచ్ సీ డాక్టర్ శ్రావణ్ వైద్య బృందంతో సుఖప్రసవం చేసారు.పండంటి మగ బిడ్డకు జన్మనిచిందని బాబు 3 కిలోల బరువు వున్నడని తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏం,ఎల్,హెచ్,పీ డాక్టర్ మహేశ్వరీ,హెల్త్ సూపర్వైజర్ సరోజినీ దేవి,ఏఎన్ఎం సరస్వతి,స్టాఫ్ నర్స్ రజిత ఆశ వర్కర్ లావణ్య, ఉన్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాల్ని ఆపలేరు

**వెలిమారెడ్డి రాజిరెడ్డి**



**శంకరపట్నం/ఏప్రిల్01:**అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలని ఆపలేరని సిపి ఎం పార్టీ మండలం కార్యదర్శి వెలిమారెడ్డి రాజి రెడ్డి అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ ముందు జరిగే ధర్నాకు వెళ్లకుండా ఉద యం అరెస్ట్ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభు త్వం 400 ఎకరాల భూమిని వేలం వేయడం కోసం ప్రయత్నిస్తే దాన్ని నిరసిస్తూ విద్యార్థి సంఘ నాయకులపై ప్రభుత్వం చేసిన దమన కాండ నిరసిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ ముందు సిపిఎం పార్టీ ధర్నాకు పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ ధర్నాను నిలువరించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ కార్యకర్తల ను నాయకులను ఎక్కడికి అక్కడ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ప్రభుత్వానికి రంగారెడ్డి జిల్లాలో అనేక భూములు ఉన్నాయని వాటిని స్వాధీనపరచు కోవచ్చని అన్నారు.దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు విద్యనందిస్తున్నటువంటి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ని మరింత అభివృద్ధి పరచడం కోసం మేధావులను తీర్చిదిద్దడం కోసం రీసర్చ్ కోసం ఈ 400 ఎకరాల భూమిని HCU కి రిజిస్ట్రేషన్ చేసి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. అంతేకానీ యూనివర్సిటీకి భూములు ఉండాలని భూము ల పరిరక్షణ కోసం ఆందోళన చేస్తున్న నాయకులు నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా వెంటనే పెట్టిన అక్రమ కేసులని రద్దుచేసి ఈ భూమిని వేలాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు.లేకుంటే సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తగా విస్తరిస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు వడ్ల రాజు ఉన్నారు.

# కొత్తగడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దారుణం

**బూతులతో రెచ్చిపోతూ విద్యార్థినిలను చితకబాదిన - ప్రిన్సిపల్**
**తల్లిదండ్రుల పెంపకాన్ని సైతం హేళన చేసిన - ప్రిన్సిపల్ సాయిలత**
**ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలంటున్న - తల్లిదండ్రులు ప్రజా సంఘాలు**



**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 1 :**వికారాబాద్జిల్లా కేంద్రంలోని కొత్తగడిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తరచూ ఏదో ఒక వివాదం చోటు చేసుకుంటుంది. విద్యార్థులపై దురుసుగా ప్రవర్తిస్తూ కించపరిచే విధంగా ఇక్కడి ఉపాధ్యాయులు మాట్లాడిన ఘటనలు చాలానే ఉన్నాయి ఈ ఘటనపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పలుమార్లు ఉపాధ్యాయ బృందం తీరు మార్చుకోవాలని హెచ్చరించినప్పటికీ వారిలో ఎలాంటి మార్పు లేదని విద్యార్థులను బూతులు తిడుతూ విద్యార్థులపై దాడిచేయడంతోనే తెలుస్తుంది వారిలో ఎలాంటి మార్పులేదు అని.గతం లోఈ పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నప్పటికీ ఈ మధ్య కాలంలో పాఠశాలకు కొత్తగా ప్రిన్సిపాల్ సాయిలత అనే ఉపాధ్యాయురాలు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పాఠశాలలో అనేక వివాదాలు చోటుచేసుకుంటున్నాయని విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు స్థానికులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులకు చెప్పకుండా విద్యార్థులు బయటకు ఎందుకు వెళ్లారు అంటూ ముగు రు విద్యార్థినులను స్టాప్ రూమ్ కి పిలిచి ఒక్కసారి వినలా పై రెచ్చిపోయి బూతులు తిడుతూ.. విద్యార్థులను కొట్టడమే కాకుండా వారి కుటుంబ సభ్యులను సైతం హేళన చేసి భాషలాడడంతో విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకున్నట్టు ఘటన .ఇట్టి విషయం తెలుసుకున్న విద్యార్థినిల తల్లిదండ్రులు, పాఠశాలకు చేరుకొని ప్రిన్సిపాల్ తీరుపై మండిపడ్డారు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులే రాక్షసుల ప్రవర్తిస్తూ తమ పిల్లలను 'లేకి ముండా',వాల్ల తల్లులను 'దొంగ ముండా'అని తిడుతూ చిత్రహింసలు పెడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో ఉంచితే ఉపాధ్యాయులు మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తారని అనుకుంటే వారిని అవహేళన చేస్తూ వారి హిష్టరీతిలో దుర్భాషలాడు తున్నారంటూ మండిపడ్డారు.

రక్షణగా ఉండవలసిన ఉపాధ్యాయులే రాక్షసుల ప్రవర్తిస్తే ఇక విద్యార్థినులకు రక్షణ ఎక్కడ ఉంటుందంటున్న తల్లిదండ్రులు, ఈ పాఠశాలలో పలుమార్లు ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నప్పటికీ జిల్లా స్థాయి ఉన్నత అధికారులు ఉపాధ్యాయురాలు పై చర్యలు తీసుకోకపోవడం ఏంటని పలువురు మండిప డుతున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇట్టి కర్కష ప్రిన్సిపల్ పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని విద్యార్థినిల తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# 40 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట ఏప్రిల్ 1** :నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల 4 వ వార్డు భూమయ్య కాలనీలో మంగళవారం టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా 40 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు గత నెలలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ చుట్టూ లింకు రోడ్డులను కలుపుతు ఖేడ్ పట్టణం చుట్టూ బైపాస్ రోడ్డును ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని ఉద్దేశంతో ఈ రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు మున్సిపల్ పట్టణంలో 20 కోట్ల నిధులతో ప్రతి ఒక్క కాలనీలో డ్రైనేజీ మురికి కాలువలు సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఎమ్మెల్యే పేర్కొన్నారు ముందు ముందు కూడా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా



తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యేఅన్నారు గత ప్రభుత్వం గత బిఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం వలన నారాయణఖేల్ మున్సిపాలిటీలోని పలు కాలనీల రోడ్లు అద్వానంగా తయారయ్యాయని కేవలం బిఆర్ఎస్ నాయకుల కాలనీలలో వారి ఇండ్ల ముందలనే రోడ్లు వేసుకున్నారు అన్నారు కానీ మా ప్రభుత్వం నేను పార్టీలకు అతీతంగా ఏ కాలనీలో సమస్యలు రోడ్లతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందో ముందుగా ఆ కాలనీలో డ్రైనేజీ కాలువలు రోడ్లను వేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు స్వయంగా నేనే నారాయణఖేడ్ పట్టణం లో ప్రతి గల్లి గల్లి తిరిగి ఎ కాలనీలో అయితే సమస్య ఉందో తెలుసుకొని ఎక్కడ ఏ సమస్య ఉందో తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు అనంతరం కాలనివసూలు ఎన్నో ఏండ్ల సమస్యను ఎప్పుడూ కూడా మా కాలని రోడ్డుకు నోచుకోని మా కాలనీ మా సమస్యని పరిష్కరించి రోడ్డు ను డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కర్, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, నర్సింలు, హనుమాండ్లు, రాజేష్ చౌహాన్, కౌన్సిలర్లు, వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, పండరిరెడ్డి మాజీ ఎంపీటీసీ, కట్టకింది సంజీవ రెడ్డి,శివకాంత్,సంగమేశ్ పాటిల్, కాలనీ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# రేషన్ షాపుల ద్వారా ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం

# నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట ఏప్రిల్ 1:** పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ ని నియోజకవర్గ పరిధిలోని నాగుల గిద్ద మనూర్ నారాయణఖేడ్ పట్టణంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి మంగళవారం చేశారు నాగల్ గిద్ద మండల పరిధిలోని ఏనక్ పల్లి గ్రామం లోని రేషన్ షాప్ లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క పేదవానికి ఒక్కొకరికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ప్రారంభమైందని ఆకోవలోని నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ప్రారంభించిన ముందుగా గ్రామం లోని విఠలేశ్వర స్వామి వారి ఆలయనికి వెళ్ళి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నరుఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 3.10 కోట్ల మంది లబ్ధిదారూలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అలాగే 30 లక్షల కొత్త రేషన్ కార్డులను త్వరలోనే జారీ చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు గత పది సంవత్సరాల కాలం నుండి ఏ ఒక్కరికి కూడా ఒక కొత్త




రేషన్ కార్డు అమలు చేయలేదు గత ప్రభుత్వం కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ప్రతి గ్రామంలోని రోడ్లు ఎంతో అధ్వానంగా తయారయ్యాయని కనీసం చిన్నచిన్న గుంతలను కూడా పూడ్చలేక రోడ్లను మొత్తం గుంతల మయంగా తయారు చేశారని ఎమ్మెల్యే అన్నారు కానీ నేను ఎమ్మెల్యే ఎన్నికల్లో మీ గ్రామానికి వచ్చినప్పుడు మీ గ్రామానికి తప్పకుండా రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చిన ప్రకారం మొట్టమొదటగా మీ గ్రామానికి రోడ్డు వేయాలని మొదటగా మీ రోడ్డును ప్రపోజల్ ప్రభుత్వానికి పంపడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలను మరియు దృష్ ప్రచారాలను ప్రజలను రెచ్చగొట్టడాలను చేసి ప్రజలను మభ్యపెట్టె ప్రయత్నం చేస్తున్నరూ కానీ ప్రజలు వారు చెప్పే మాటలు వినే పరిస్థితుల్లో ఎవరు లేరని ప్రజలకు అర్థం అయ్యింది ఏది చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే చేస్తుందనీ ప్రజలకు తెలుసు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు నిరుపేద కుటుంబలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా 5 లక్షల రూపాయలను అందిస్తున్న సందర్భంలో ఈరోజు గ్రామంలోని ఒక నీరు పేద మహిళ ఇంటికి వెళ్లి వారి ఇంటి పరిస్థితినీ చూసి వారికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్ల పథకం లోవారికి ఇళ్లు ఇప్పిస్తాం అని ఎమ్మెల్యే అన్నారు అనంతరం గ్రామంలోని క్రైస్తవ సోదరులు కోరిక మేరకు గ్రామంలోని చర్చికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రైస్తవ సోదరీ సోదరీమణులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు అనంతరం ఎమ్మెల్యే కు శాలువాతో సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, ఏనక్ పల్లి గ్రామ ప్రజలు పెద్దలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సన్న బియ్యం పథకం పేద ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలుస్తుంది

**టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్**

**శంకరపట్నం/ఏప్రిల్01:**సన్న బియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలచిపోవాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం శంకరపట్నం మండలం తాడికల్,కేశవపట్నం గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్గౌడ్ మాట్లాడుతూ పేద,ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం



అనే మరో అద్భుత పథకం తీసుకు వచ్చిందని,ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందు వలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మొదలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో బాగంగా చేపడుతున్న పేదలకు సన్న బియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమమని,పేద ప్రజలు దొడ్డు బియ్యం తిన లేకపోతున్నారని పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్య మని దానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బత్తుల భాస్కర్,ఆర్ ఐ బాలకిషన్, తిరుపతి,ఎండి షారుక్,గ్రామశాఖ అధ్యక్షులు సధానంధం, నాయకులు ఆరిడ్,కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన లో విద్యార్థులపై లాఠీచార్జిలా

**భూములు అమ్మొద్దంటున్న విద్యార్థులపై అక్రమ కేసుల**
**ఇదేనా ఇందిరమ్మ రాజ్యం - ప్రజా పాలన అంటే...**
**రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదు రాక్షస పాలన**
**ప్రశ్నించిన వారిని నిర్బంధించడమే పనిగా పెట్టుకుంది కాంగ్రెస్ పార్టీ**
**సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య**

**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 2 పరిగి :** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నది కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటు న్నట్టు ప్రజా పాలన కాదు రాక్షస పాలన కొనసాగుతున్నది. అంటూ రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పరిపాలనపై తీవ్రంగా మండిపడ్డారు పరిగి ఏరియా సిపిఎం నాయకులు,హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం పరిగి ఏరియా కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది.విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని, 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేస్తూ... మంగళవారం హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన ద్వారం దగ్గర తలపెట్టిన ధర్నా



కార్యక్రమానికి హాజరయ్యింది వెళ్తున్న సిపిఎం నాయకులు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య,మండల నాయకులు ఎండీ. హబీబ్, యాదగిరి లను అడ్డుకొని పరిగి పోలీస్లు ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అనంతరం పరిగి పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ ప్రజపాలనలో ప్రజల,ప్రభుత్వ భూములు దౌర్జన్యంగా అమ్ముకొని సొమ్ము చేసుకోవడమేనా మీ ఇందిరమ్మ రాజ్యం ప్రజాల పలానా అంటే అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నాము. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకుని అమ్మకానికి పెట్టింది. విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారు.ఉన్నట్టుండి సోమవారం పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్లోకి బుల్డోజర్లతో ప్రవేశించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడం మొదలుపెట్టారు.ఇది సరైంది కాదని ప్రశ్నించిన విద్యార్థులను 60 మందిని అమ్మాయిలతో సహా అరెస్టు చేసి రాత్రి 10 గంటల వరకు మాదాపూర్, రాయ్దుర్గ్,గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారు. పోలీసుల దాడిలో ఒక విద్యార్థి తల పగిలింది. అమ్మాయిల బట్టలు చింపారు. రక్త గాయాలు అయ్యే విధంగా అమ్మాయిలపై దాడి చేశారు. మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో వీడియో రూపంలో ఒప్పుకుంటేనే మిమ్మల్ని అందరిని విడుదల చేస్తామని విద్యార్థులను చిత్రహింసలకు గురి చేయడం నీచమైన చర్య అన్నారు. 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించి తక్షణం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హేచ్చరించారు.

# శంకరపట్నం జర్నలిస్టు సంఘములో చేరిన దేవునూరి రవీందర్

**శంకరపట్నం / ఏప్రిల్ 01:**శంకరపట్నం జర్నలిస్ట్ సంఘంలో దేవునూరి రవీందర్ గౌరవ అధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులు వెంకటస్వామి మండల జర్నలిస్టు సంఘం అధ్యక్షులు కోరం శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బూర్ల వెంకటేష్ సభ్యుల సమక్షంలో మంగళవారం చేరారు. వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సహాయ కార్యదర్శి కి రాజీనామా చేసి శంకరపట్నం జర్నలిస్టు సంఘంలోకి చేరారు. జర్నలిస్టుల సంఘం దాడుల వ్యతిరేక కమిటీ కన్వీనర్ గా దేవునూరి రవీందర్ ను నియమించినట్లు ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు కోరం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.అనంతరం దేవనూరి రవీందర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నేరెళ్ల సంతోష్, పల్లె స్వరూప, సోషల్ మీడియా కన్వీనర్ కొరిమి సంతోష్ కుమార్, కోశాధికారి అనిల్ ,సంయుక్త కార్యదర్శి కిరణ్, సభ్యులు దేవునూరి రాకేష్, సురేష్, సుధీర్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 3 వ తేదీన మాజీ ప్రధాని కీర్తిశేషులు అటల్ బీహారి వాజ్ పాయి 100 సంవత్సరాలు శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందనిమెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ తెలిపారు

**మెదక్ ఏప్రిల్ 1 :** మంగళవారం నాడు బీజేపీ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నాడు కీ? శే? శ్రీ అటల్ బిహారి వాజపేయి గారి 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో వారి జీవిత చరిత్ర ఫోటోస్ తో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అదేవిధంగా వారు మన మెదక్ విచ్చేసినప్పుడు వారి కరిసినటువంటి వారి ఫోటోస్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అనంతరం జిల్లాస్థాయి సమావేశం జరుగుతుంది. మరియు ఏప్రిల్ 6వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త వారి ఇంటి పై బిజెపి జెండా



ఎగరవెయ్యాలి అదేవిధంగా ప్రతి బూతులలో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయాలి అదేవిధంగా 13 14వ తేదీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా 13వ తేదీన అంబేద్కర్ విగ్రహాల వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. 14వ తేదీన అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుంది 15 16వ తేదీలలో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని అవమానించారని ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని అవమానించిన తీరు ప్రజల్లోకి తీసుకెళ్లడం. ఇదే కాకుండా ఈనెల 27వ తేదీ వరకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శిలు శ్రీనివాస్ %మీచీ% రెడ్డి ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాద్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ జిల్లా కన్వినర్ సుభాష్ గౌడ్ సంతోష్ రెడ్డి అసెంబ్లీ కన్వినర్ మధు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ వెలుముల సిద్ధిరములు గారు, రంజిత్ రెడ్డి నారాయణ రెడ్డి, శంకర్, సంఘసాని రాజు, రాంరెడ్డి,నవీన్ నాయకులు పాల్గొన్నారు..

# ఏకంలో అనేకం

శరీరం ఒకటైనా..రోగాలు ఎన్నో నాలుక ఒకటైనా.. రుచులు ఎన్నో మట్టి ఒకటైనా..చెట్ల జాతులు ఎన్నెన్నో మనసు ఒకటైనా.. ఆలోచనలు ఎన్నో కంఠం ఒకటైనా..మాటల తూటాలు ఎన్నెన్నో జీవితం ఒకటైనా పోరాట ఆరాటాలెన్నో హృదయం ఒకటైనా..లబ్ డబ్‌లు ఎన్నెన్నో తెలుపు ఒకటైనా.. దాగిన రంగులెన్నో చూపు ఒకటైనా..దృశ్యాలు ఎన్నో నేను ఒక్కడినే అయినా..నిర్వహించే పాత్రలు ఎన్నో కవి ఒక్కడేఅయినా..కవితా వస్తువులెన్నో !మధుపాళీ

# అగ్రహారం అంజన్న జయంతి, రథోత్సవ గోడపత్రిక ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

**వేములవాడ** వేములవాడ అర్బన్ మండలంలోని శ్రీ హనుమాన్ దేవాలయం అగ్రహారం యందు శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర పౌర్ణమి తేదీ 12/04/2025 శనివారం రోజున జరుపబడు శ్రీ హనుమాన్ జయంతి మరియు రథోత్సవ వాల్ పోస్టర్ ను వేములవాడ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగారపు శ్రీనివాస్



ఆలయ వ్యవస్థాపక వంశియ ధర్మకర్త గౌరీశెట్టి మహేందర్ ఆలయ మాజీ ధర్మకర్త చేపూరి నాగరాజు తో పాటుఆలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నాడీ సంబంధ ప్రమాదకర రుగ్మత ఆటిజమ్

(02 ఏప్రిల్ "ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినం" సందర్భంగా) సాధారణ పిల్లలు ఏడాది వయస్సులోనే పాకడం, నడవడం, నవ్వడం, ముద్దు ముద్దుగా మాట్లాడడం, తల్లితండ్రుల పిలుపుకు బదులు ఇవ్వడం లాంటివి చేయడానికి ప్రయత్నిస్తూ సఫలం అవుతూ ఉంటారు. కాని కొందరు పిల్లలు మానసిక ఎదుగుదల లోపం కారణంగా అసాధారణం ప్రవర్తన ప్రదర్శిస్తూ ఉంటారు. ఇలాంటి అసాధారణ ప్రవర్తనలో ఆటిజమ్ (మందబుద్ధి లేదా మూగ రుగ్మత) అనే అనారోగ్యం కూడా ఒకటిగా గుర్తించబడింది. వయస్సుకు తగిన మానసిక ఎదుగుదల లేకుండా ఉండే పరిస్థితి బాల్యంలోనే ప్రారంభమై జీవితకాల నాడీ సంబంధ ఆటిజమ్ రుగ్మతగా మారుతుంది. ప్రతి వంద మంది పిల్లల్లో ఒక్కరికి ఈ సమస్య వస్తుంది. పిల్లల మెదడులో కొంత భాగం సరిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల ఆటిజమ్ రుగ్మత బయట పడుతుంది. ఆటిజమ్ పెద్ద ప్రమాదకర సమస్య కానప్పటికీ దీనిని నివారించడంలో అనేక సవాళ్లు ఎదుర్కోవలసి వస్తున్నది. మూడేళ్లు నిండక ముందే బయట పడే ఆటిజమ్ లక్షణాలతో మూర్ఛ, నిరాశ, ఆందోళన, హైపర్ ఆక్టివిటీ డిజార్డర్ వంటి రుగ్మతలు ప్రదర్శించబడతాయి. ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినం-2025: ఆటిజమ్ రుగ్మత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి, ఆ కుటుంబాలకు బాసటగా నిలువడానికి, ఆటిజమ్ పట్ల అపోహలను తొలగించడానికి ప్రతి ఏట 02 ఏప్రిల్ రోజున "ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినం ఇతివృత్తంగా "అడ్వాన్సింగ్ న్యూరోడైవర్సిటీ - ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2023" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. భారత్‌లో ప్రతి 68 మంది పిల్లల్లో ఒక్కరికి ఆటిజమ్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు తేలడం విచారకరం. ఇండియాలో దాదాపు 18 మిలియన్ల ఆటిజమ్ రోగులు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఆటిజమ్ రుగ్మతకు కారణాలు, రోగ లక్షణాలు: ఆటిజమ్ రుగ్మతను ఆటిజమ్ స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏఎస్‌డి)గా కూడా పిలుస్తారు. ఆటిజమ్ రావడానికి కారణాలుగా జన్యుపరమైనవి, గర్భధారణ సమయంలో ఇన్ఫెక్షన్లు, గర్భిణి తీవ్ర ఉద్రేకానికి గురికావడం, మెదడులో స్రవించే రసాయనాలు తగిన మోతాదులో స్రవించకపోవడం, నెలలు నిండకుండా ప్రసవం కావడం, కుటుంబ సభ్యులు తగిన సమయం ఇవ్వకపోవడం లాంటివి ప్రధానమైనవిగా పేర్కొనబడినవి. ఆటిజమ్ బారిన పడిన పిల్లలు వయసుకు తగిన మానసిక పరిపక్వత చూపకపోవడం, ఒంటరిగా ఉండడం, వ్యక్తుల కళ్లల్లోకి చూడకపోవడం, ఇతరుల పిల్లలతో కలిసి ఆడుకోవడానికి విముఖత చూపడం, చేసిన పనులనే పదే పదే చేయడం, గాయాలు తగిలినా గుర్తించకపోవడం, శబ్దాలను పట్టించుకోకపోవడం, పిలిచినా పలుకకపోవడం, సరిగా మాట్లాడకపోవడం, అకారణంగా ఏడ్వడం లాంటి లక్షణాలను ప్రదర్శిస్తారు. ఆటిజమ్ పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు: ఆటిజమ్ రుగ్మత బారిన పడిన పిల్లల తల్లితండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవడం కనీస అవసరమని తెలుసుకోవాలి. పిండిపదార్థాలు, కొవ్వులు, మాంసకృత్తులు, జనిత లవణాలు, విటమిన్లు, జింక్, ఐరన్, సెలినియం, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్-ఈ, విటమిన్-కె లాంటి పోషకాలు కలిగిన ఆహారం అందించడం తల్లితండ్రుల బాధ్యత అని మరువరాదు. కాలీఫ్లవర్, బ్రొకోలీ, పెప్పర్, నారింజ, బత్తాయా, పైనాపిల్, స్ట్రాబెరీ, బొప్పాయి, బీన్స్, పుట్టగొడుగులు, పొద్దుతిరుగుడు విత్తనాలు లాంటి పోషకాహారాన్ని అందించాలి. గర్భిణీలు తగు పోషకాహారం తీసుకోవడం, తల్లులు దులవాట్లకు దూరంగా ఉండడం, గర్భిణిలు డాక్టర్ సలహాలు, తల్లులు వాయు కాలుష్యానికి/క్రిమిసంహారక మందులకు దూరంగా ఉండడం, గర్భిణిలు అన్ని రకాల టీకాలను తీసుకోవడం, గర్భంలో శిశువు కదలికల పట్ల వైద్యుల సలహాలు తీసుకోవడం లాంటి జాగ్రత్తలు ఆటిజమ్ సమస్యకు విరుగుడునా పని చేస్తాయని తెలుసుకోవాలి. పిల్లల ప్రవర్తనను తల్లితండ్రులు నిరంతరం గమనించడం, అసాధారణంగా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం లాంటి చర్యలు ఆటిజమ్ రుగ్మత తీవ్రతను తగ్గించడంతో లేదా సమస్యను చాలా వరకు పరిష్కరించడం జరుగుతుందనే అవగాహన కలిగి ఉండడం తల్లితండ్రుల కనీస బాధ్యత అని తెలుసుకుందాం, ఆటిజమ్‌కు అవగాహన ఔషధాలతో సమాధానమిద్దాం. **డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**- ప్రతి పేదవాడికి ఇక సన్న బియ్యం**
**- రేషన్ బియ్యం పక్కదారి పడితే కఠిన చర్యలు - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- పటాన్ చెరులో లాంఛనంగా ప్రారంభం**



**పటాన్ చెరు :** నిరుపేదల కోసం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడం అభినందనీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని నాయికోటి బస్తి రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయించకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం లబ్ధిదారులు, రేషన్ డీలర్లు ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ రంగారావు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం



**అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాల అమలుమంత్రి పొన్నం ప్రభాకర్సిరిసిల్లలో సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ప్రారంభించిన మంత్రి**



**వేములవాడ** రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బీ గితే తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు. మహిళల అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళా మణులను కోటీశ్వరులుగా చేయాలని సదుద్దేశంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. అలాగే సోలార్ యూనిట్లు మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్న సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాల్కు అదనంగా 500 అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా..రాష్ట్ర ప్రభుత్వం సోషియో ఎకనామిక్ సర్వే ను ఇటీవల నిర్వహించిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రకటించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా లక్ష 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి పౌర సరఫరాల మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జీఎంఆర్





**పటాన్ చెరు :** సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఫసల్వాది గ్రామ శివారులో గల శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ చక్ర అకార దేవాలయం నిర్మాణ పనులను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు శ్రీ మహేశ్వర సిద్ధాంతి గారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే జీఎంఆర్ దేవాలయాన్ని సందర్శించారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో పురాతన పద్ధతులతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఆలయంలో గలశివాలయంలోప్రత్యేకపూజలునిర్వహించారు

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ లోల్లా సిద్ధార్థకు పీహెచ్ డీ

**పటాన్ చెరు** ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి లోల్లా సిద్ధార్థను పీహెచ్ డీ వరించింది. 'ఎల్సీ-ఎంఎస్/ఎంఎస్ ద్వారా బయోలాజికల్ మ్యాట్రిక్స్ లో ఎంచుకున్న ఔషధాల అభివృద్ధి, ధ్రువీకరణ: ఫార్మకోకైనటిక్ అధ్యయనాలకు వినియోగం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సిద్ధార్థ అధ్యయనం మానవ ప్లాస్మాలో కాప్మాటినిబ్, ఫోస్టెంసావిర్, రెలుగోలిక్స్ యొక్క ఖచ్చితమైన పరిమాణీకరణ కోసం అత్యంత సున్నితమైన ఎల్సీ-ఎంఎస్/ఎంఎస్ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణకు దారితీసింది. ఈ అత్యాధునిక విశ్లేషణాత్మక పద్ధతులు ఫార్మకోకైనెటిక్ అధ్యయనాలు, ఔషధ అభివృద్ధి, క్లినికల్ పరిశోధన, చికిత్సా ఔషధ పర్యవేక్షణలో కీలకమైనవి, బయోఫార్మాస్యూటికల్ విశ్లేషణలో మెరుగైన ఖచ్చితత్వం, విశ్వసనీయతను నిర్ధారిస్తాయి. ఆయన చేసిన కృషి ఆధునిక ఔషధ పరిశోధనలో ఎల్సీ-ఎంఎస్/ఎంఎస్ యొక్క పరివర్తనాత్మక పాత్రను నొక్కి చెప్పడమే గాక, సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన



చికిత్సా పరిష్కారాలకు మార్గం సుగమం చేస్తుంది. సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సిద్ధార్థ అధ్యయనం మానవ ప్లాస్మాలో ఖచ్చితమైన పరిమాణీకరణ డాక్టర్ సిద్ధార్థ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు పేర్కొన్నారు.

# నీరు అందక పంట పొలాలు ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది.

**బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి**

**కరీంనగర్ రూరల్ గ్రామాల్లో, కొత్తపల్లి:** కరీంనగర్ రూరల్ గ్రామాల్లో, కొత్తపల్లిలో సాగునీరు లేక కోతకు వచ్చిన పంటలు కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, ప్రభుత్వం వెంటనే చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించడానికి చర్యలు చేపట్టి, రైతుల పంటలను కాపాడాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్ రూరల్ మండలం, కొత్తపల్లిలో నీళ్ల లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నాడి రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ఉన్న డి 93 కాలువ ద్వారా నీరు అందక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఇట్టి కాలువ ద్వారా ప్రధానంగా చివరి ఆయకట్టు గ్రామాల వరకు పొలాలకు నీరు అందక వందల ఎకరాలు నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. నీళ్ల లేక పంటను కాపాడుకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డి 93 కాలువకు అందవలసిన నీరు అందని కారణంగా, కాలువ మీద ఆధారపడి పంటలు వేసుకున్న రైతులు, నీరు అందక నష్టాల పాలవుతున్నారని, ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలోని పంట పొలాలు ఎండిపోయే స్థితికి వచ్చాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డి 93 కాలువ కు సాగు నీటిని విడుదల చేసి, రైతులను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రవ ంంలో కొత్త పల్లి మాజీ ఎంపీపీ వాసాల రమేష్, మాజీ బిజెపి పట్టణ అధ్యక్షులు శేఖర్, లక్ష్మారెడ్డి నరసి



ంహారెడ్డి, హరిప్రసాద్, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంపత్, బోనాల మోహన్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చిట్కూరు శ్రీనివాస్, వేముల చంద్రశేఖర్, రవి ప్రసాద్ లతో పాటురైతులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సంక్షేమం పేరుతో.. దివాళా తీయిస్తే ఎలా !



సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు..ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు...రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్దం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పులు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిష్ఠంట చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లోఓ ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు,భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోంది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు హైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. డబ్బులను వృధా చేసే ఓట్ల పథకాలకు పాతరేసినప్పుడే రాష్ట్రం అప్పుల ఊబినుంచి బయట పడగలదు. ఇది చంద్రబాబుకైనా మరెవ్వరికైనా వర్తిస్తుంది. సంక్షేమం పేరుతో అప్పులు చేసి, పందేరాలు చేయడం ఎంతమాత్రం కాదు. ఫ్రీ పథకాలను ఇకనైనా సమీక్షించడం క్షేమకరం.

# కేంద్రీకరణ దిశగా ప్రభుత్వం తీరు

- దేశాన్ని అగాధంలోకి నెడుతున్న విధానాలు
- కేంద్ర ప్రభుత్వంపై సోనియా విమర్శలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్1:** ప్రస్తుత ప్రభుత్వ మూడు అంశాల ఎజెండా విద్యా రంగంలో వినాశకరమైన పరిణామాలకు దారితీస్తోందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విమర్శించారు. సెంట్రలైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ అనే మూడు సి... లు దేశ విద్యా విధానాన్ని శాసిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్దంలో అధికారాన్ని కేంద్రీకరించడం, విద్యను వ్యాపారంగా చేయడం, పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు మతతత్వం చేయడం వారికి తెలిసిన ప్రక్రియ అని సోనియా విమర్శించారు. తాజాగా ఒక పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె దేశంలోని పలు అంశాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వ పనితీరు కేంద్రీకరణ దిశగా సాగుతోందని, అత్యంత హానికరమైన పరిణామాలు విద్యా రంగంలోనే ఉన్నాయని సోనియా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా మంత్రులతో కూడిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశం 2019 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకూ జరుపలేదన్నారు.జాతీయ విద్యా విధానం 2020 అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో కనీసం ఒక్కసారైనా చర్చలు జరిపారా అని ఆమె నిలదీశారు. విద్య కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి అంశమైనా కేంద్ర ప్రభుత్వం ఒంటరి పోకడలకు పోతోందని విమర్శించారు. విద్యావ్యవస్థ ద్వారా చిన్నారుల్లో విద్వేషాన్ని పెంచడమనే ఆరెస్సెస్, బీజేపీ సుదీర్ఘ కాంక్షను ఇప్పుడు నెరవేర్చుకుంటున్నారని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ హత్యోదంతాన్ని, మొగలుల పాలనా విషయాలను పుస్తకాల నుంచి ఎందుకు తొలగించారన్నారు. తగిన నైపుణ్యాలు లేకపోయినా ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నవారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని సోనియా ఆక్షేపించారు. విద్యావ్యవస్థపై సాగుతున్న ఈ మారణహోమం వెంటనే ఆగిపోవాలని సోనియా తన వ్యాసంలో కోరుకున్నారు.

# తిరుపతి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

## - హనుమంత వాహనంపై విహరించిన స్వామివారు



**తిరుపతి,ఏప్రిల్1:** తిరుపతి శ్రీ కోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై అభయమి చ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహార తులు సమర్పించి స్వామివారిని దర్శించుకు న్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవ ద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వాడు హనుంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హను మకు ఆత్మతత్వాన్ని బోధించినట్లు- ప్రాచీన వాఙ్మయం నుండి తెలుస్తోంది. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తు న్నాడు. శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో హనుమద్వాహన సేవను సిరియ తిరువడిగా కీర్తిస్తారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, కొబ్బరినీళ్లు, చందనంలతో అభిషేకం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో వడ గాడ్పులు!

## ఈ రెండు నెలలు అత్యధిక ఉష్ణోగ్రతలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్1:** దేశంలో ఈసారి ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాలు మినహా చాలా చోట్ల సాధారణ స్థాయి కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాల్లో ఎక్కువ రోజులపాటు- వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ సారి తెలంగాణ, ఆంధప్రదేశ్‌తోపాటు- పలు రాష్ట్రాల్లో సాధారణ స్థాయికి మించి 2 నుంచి 4 రోజులపాటు- తీవ్రమైన వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నదని స్పష్టం చేసింది.మంగళవారం నుంచి శుక్రవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గుతాయని ఐఎండీ తెలిపింది. శనివారం ఉత్తరాంధ్రలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ప్రస్తుత వేసవిలో ఏప్రిల్-జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం ఐఎండీ అంచనా వేస్తోంది. మధ్య, తూర్పు ప్రాంతాల్లో, వాయవ్య రాష్ట్రాల్లో క్కువరోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఎక్కువ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలుచోట్ల సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని ఐఎండీ తెలిపింది. రాబోయే మూడు నెలలపాటు- అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు ఎక్కువగా వడగాలులు వీస్తాయని తెలిపింది. మామూలుగానే ఎప్రిల్, నెలల్లో వడగాలులు నమోదవుతుంటాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువగా వడగాలుల రోజులు కొనసాగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏప్రిల్‌లో దేశంలో చాలా ప్రాంతాల్లో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండి తెలిపింది.ఎపిలో దాదాపు అన్ని జిల్లాల్లోనూ వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని ప్రకటించింది. సోమవారం నంద్యాల జిల్లా గోస్పాడులో 40.3, కర్నూలు జిల్లా కమ్మరచేడులో 40.2, అనంతపురం జిల్లా నాగసముద్రంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో వేడి, ఉక్కపోత నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభించనుంది.

# నేటి నుంచి మధురైలె సిపిఎం మహాసభలు

- వేలాదిగా తరలి వెళ్లిన ఎర్రదండు సభ్యులు





**చెన్నై,ఏప్రిల్1:** సిపిఎం 24వ అఖిల భారత మహాసభ బుధవారం తమిళనాడులోని మధురైలో ప్రారంభం కానుంది. అంతకుముందే తమిళనాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరిని అమరవీరుల స్మారక జాతాలు మంగళవారం మదురైకు చేరుకున్నాయి. అందులో భాగంగానే జాతాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కామ్రేడ్ సింగరవేలర్ స్మారక జాతా చెన్నై నుండి మదురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగుతోంది. సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె బాలభారతి జాతాకు నాయకత్వం వహిస్తున్నారు. దీనిలో వందలాది మంది కామ్రేడ్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆ జాతా ప్రారంభం సందర్భంగా చెన్నై శివార్లలోని తాంబరంలో బహిరంగ సభ జరిగింది. విద్యార్థి అమరవీరులు సోము, సెంబు త్యాగాలను గౌరవించే జాతా తూత్తుకుడి నుండి మధురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగింది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పి సంపత్ ఈ జాతాకు నాయకత్వం వహించారు. విద్యార్థి సంఘం నేతలు, పార్టీ నాయకుల సమక్షంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కెజి భాస్కరన్‌కు జ్యోతిని అందజేశారు. సేలం జైలు అమరవీరుల స్మారక జాతా సేలం సెంట్రల్ జైలు నుండి ప్రారంభమైంది. 1946లో ఉరితీయబడిన నలుగురు యువ వస్త్ర మిల్లు కార్మికుల జ్ఞాపకార్థం కోయంబత్తూరులోని చిన్నియం పలయం అమరవీరుల జాతా మదురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగింది. మాజీ ఎంపి పిఆర్ నటరాజన్ జ్యోతిని అందజేసిన కార్యక్రమంలో వందలాది మంది కామ్రేడ్స్ పాల్గొన్నారు. కోయంబత్తూరు జిల్లా కమిటీ కార్యదర్శి సి

# నీ దుంప తెంచేసే వాళ్లు భయ్యా జస్ట్ మిస్

ఐపీఎల్ 2025లో ఎట్టకేలకు బోణీ కొట్టింది ముంబై ఇండియన్స్. కోల్‌కత నైట్ రైడర్స్ ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఆ జట్టు వరుస ఓటములకు పుల్ స్టాప్ పడింది. మ్యాచ్ ముందు వరకూ పాయింట్ల పట్టికలో అట్టడుగున.. అంటే పదో స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ ఒక్కసారిగా ఆరోస్థానానికి ఎగబాకింది.సోమవారం రాత్రి వాంఖెడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగింది కోల్‌కత నైట్ రైడర్స్. అధ్వాన్నపు ఆటతీరును ప్రదర్శించింది. ముంబై ఇండియన్స్ బౌలర్ల పరాక్రమం ముందు తలవంచింది. వరుసగా వికెట్లను కోల్పోయింది. నిర్ణీత 20 ఓవర్లల్లో 116 పరుగులకు కుప్పకూలింది.కోల్‌కత నైట్ రైడర్స్ ఇన్నింగ్‌లో 26 పరుగులు చేసిన అంగ్‌క్రిష్ రఘువంశీ ఒక్కడే టాప్ స్కోరర్ అంటే ఆ జట్టు బ్యాటర్లు ఎంత చెత్తగా ఆడారో అర్థం చేసుకోవచ్చు. క్వింటన్ డికాక్- 1, సునీల్ నరైన్- 0, అజింక్య రహానె- 11, వెంకటేష్ అయ్యర్- 3, రింకూ సింగ్- 17, మనీష్ పాండే- 19, ఆంద్రీ రస్సెల్- 5, రమణ్ దీప్ సింగ్- 22, హర్షిత్ రాణా- 4, స్పెన్సర్ జాన్సన్- 1 పరుగు చేశారు.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్.. ఈ మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చివేసింది. 12.5 ఓవర్లల్లో 121 పరుగులు చేసింది. ఈ క్రమంలో రెండు వికెట్లను మాత్రమే కోల్పోయింది. ఫామ్‌లో లేని ఓపెనర్ రోహిత్ శర్మ 13, విల్ జాక్స్- 16 పరుగులకే అవుట్ అయ్యారు. మరో ఓపెనర్ రియాన్ రికెల్టన్ 62, సూర్యకుమార్ యాదవ్ 9 బంతుల్లో 27 పరుగులతో అదరగొట్టారు.ఈ మ్యాచ్‌లో నాలుగు వికెట్లతో చెలరేగాడు డెబ్యూట్ బౌలర్ అశ్విని కుమార్. మూడు ఓవర్లల్లో 24 పరుగులు ఇచ్చి అజింక్య రహానె, రింకూ సింగ్, మనీష్ పాండే, ఆంద్రీ రస్సెల్ వికెట్లను నేలకూల్చాడు. ఇదే అతనికి తొలి ఐపీఎల్ సీజన్.. తొలి మ్యాచ్ కూడా. అరంగేట్రంలోనే నాలుగు వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించాడు.ఈ మ్యాచ్‌లో కూడా రోహిత్ శర్మ విఫలం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తక్కువ స్కోరే ఉన్నప్పటికీ కుదురుగా ఆడలేకపోయాడు. ఇన్నింగ్ మొత్తం మీద 12 బంతులను మాత్రమే ఎదుర్కొన్నాడు. 13 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇందులో నమోదైంది ఒకే ఒక్క సిక్సర్.వికెట్లకు కాస్త దూరంగా ఆంద్రీ రస్సెల్ వేసిన ఫ్లాట్ బ్యాట్‌లో షాట్ ఆడాడు రోహిత్. బ్యాట్ ఎడ్జ్ తీసుకుని గాల్లోకి ఎగిరిన బంతిని మిడాఫ్‌లో సులువగా అందుకున్నాడు హర్షిత్ రాణా. 46 పరుగుల వద్ద రోహిత్ శర్మ రూపంలో తొలి వికెట్ కోల్పోయింది ముంబై ఇండియన్స్. ఛేదించాల్సిన స్కోర్ భారీగా లేకపోయినప్పటికీ- కుదురుగా ఆడివుంటే కనీసం అతని బ్యాటింగ్ ట్రాక్‌లో పడి ఉండేది.



ఈ సీజన్‌లో రోహిత్ శర్మ ఇప్పటివరకు చేసిన పరుగులు 21. చెన్నై సూపర్ కింగ్స్‌పై చెపాక్ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు. రెండో మ్యాచ్‌లో ఎనిమిది పరుగులకే వెనుదిరిగాడు. ఇప్పుడు 13 పరుగులకే అవుట్ అయ్యాడు. ఒత్తిడి వల్లే అతను స్వేచ్ఛగా ఆడలేకపోతున్నాడనే అంచనాలు ఉన్నాయి.ముంబై ఇండియన్స్ టీమ్ గెలిచింది కాబట్టి అతని ఫెయిల్యూర్‌ను ఎవరూ పట్టించుకోవట్లేదు గానీ అదే ఓడిపోయుంటే పరిస్థితి మరోలా ఉండేది. సోషల్ మీడియాలో అతనిపై ఘోరంగా ట్రోల్స్ పడేవి. ఈ వరుస వైఫల్యాలకు ఓ భారీ ఇన్నింగ్‌తో చెక్ పెట్టాలని కోరుకుంటోన్నారు అభిమానులు.

# ఎవడ్రా నువ్వు.. మా రాజుగారికే ఎసరు పెట్టావ్ రూ.30 లక్షలకు 4 వికెట్లు

ఐపీఎల్ 2025లో ఎట్టకేలకు బోణీ కొట్టింది ముంబై ఇండియన్స్. కోల్‌కత నైట్ రైడర్స్ ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఆ జట్టు వరుస ఓటములకు పుల్ స్టాప్ పడింది. మ్యాచ్ ముందు వరకూ పాయింట్ల పట్టికలో అట్టడుగున.. అంటే పదో స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ ఒక్కసారిగా ఆరోస్థానానికి ఎగబాకింది.116 పరుగులకే..సోమవారం రాత్రి వాంఖెడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగింది కోల్‌కత నైట్ రైడర్స్. అధ్వాన్నపు ఆటతీరును ప్రదర్శించింది. ముంబై ఇండియన్స్ బౌలర్ల పరాక్రమం ముందు తలవంచింది. వరుసగా వికెట్లను కోల్పోయింది. నిర్ణీత 20 ఓవర్లల్లో 116 పరుగులకు కుప్పకూలింది.కోల్‌కత నైట్ రైడర్స్ ఇన్నింగ్‌లో 26 పరుగులు చేసిన అంగ్‌క్రిష్ రఘువంశీ ఒక్కడే టాప్ స్కోరర్ అంటే ఆ జట్టు బ్యాటర్లు ఎంత చెత్తగా ఆడారో అర్థం చేసుకోవచ్చు. క్వింటన్ డికాక్- 1, సునీల్ నరైన్- 0, అజింక్య రహానె- 11, వెంకటేష్ అయ్యర్- 3, రింకూ సింగ్- 17, మనీష్ పాండే- 19, ఆంద్రీ రస్సెల్- 5, రమణ్ దీప్ సింగ్- 22, హర్షిత్ రాణా- 4, స్పెన్సర్ జాన్సన్- 1 పరుగు చేశారు.అలవోకగా..అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్.. ఈ మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చివేసింది. 12.5 ఓవర్లల్లో 121 పరుగులు చేసింది. ఈ క్రమంలో రెండు వికెట్లను మాత్రమే కోల్పోయింది. ఫామ్‌లో లేని ఓపెనర్ రోహిత్ శర్మ 13, విల్ జాక్స్- 16 పరుగులకే అవుట్ అయ్యారు. మరో ఓపెనర్ రియాన్ రికెల్టన్ 62, సూర్యకుమార్ యాదవ్ 9 బంతుల్లో 27 పరుగులతో అదరగొట్టారు.అశ్విని కుమార్ తడాఖా..ఈ మ్యాచ్‌లో నాలుగు వికెట్లతో చెలరేగాడు డెబ్యూట్ బౌలర్ అశ్విని కుమార్. మూడు ఓవర్లల్లో 24 పరుగులు ఇచ్చి అజింక్య రహానె, రింకూ సింగ్, మనీష్ పాండే, ఆంద్రీ రస్సెల్ వికెట్లను నేలకూల్చాడు. ఇదే అతనికి తొలి ఐపీఎల్ సీజన్.. తొలి మ్యాచ్ కూడా. అరంగేట్రంలోనే నాలుగు వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించాడు.తుదిజట్టులో..జట్టుకు అందుబాటులో ఉన్నప్పటికీ తొలి రెండు మ్యాచ్‌లోనూ ఆడలేదు అశ్విని కుమార్. ఏపీకి చెందిన పేస్ బౌలర్ సత్యనారాయణ రాజు ఆడాడీ రెండింట్లో కూడా. ఈ గేమ్ కోసం తుదిజట్టులో మార్పులు చేసింది ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్. సత్యనారాయణ రాజును పక్కనపెట్టింది. అతని స్థానంలో అశ్విని కుమార్‌ను తీసుకుంది.ఈ మార్పు- ఎలాంటి ఫలితాలను ఇచ్చిందనేది ప్రత్యేకించి చెప్పుకోనక్కర్లేదు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ వచ్చాడు అశ్విని కుమార్. తన తొలి ఓవర్‌లోనే కెప్టెన్ అజింక్య రహానెను పెవిలియన్ దారి పట్టించాడు. ఐపీఎల్ కేరీర్‌లో తొలి బంతికే వికెట్ పడగొట్టిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. రహానె సహా..వికెట్లకు దూరంగా వేసిన బంతిని.. డీప్ బ్యాక్‌వర్డ్ పాయింట్ వైపు భారీ షాట్ ఆడాడు రహానె. అక్కడే ఉన్న తిలక్ వర్మ ఒంటిచేత్తో బంతిని అందుకున్నాడు. ఆ తరువాత తన రెండో ఓవర్‌లో బ్యాక్ అండ్ బ్యాక్ వికెట్లు తీశాడు. ఇన్నింగ్ 11వ ఓవర్ మూడో బంతికి రింకూ సింగ్, తో బంతికి మనీష్ పాండేను అవుట్ చేశాడు. మూడో ఓవర్‌లో ఆంద్రీ రస్సెల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు.పంజాబ్ నుంచి..అశ్విని కుమార్ సొంత రాష్ట్రం.. పంజాబ్. ఐపీఎల్ మెగా వేలంపాట సందర్భంగా బేస్ ప్రైస్ 30 లక్షల రూపాయలకు అతన్ని జట్టులోకి తీసుకుంది ముంబై ఇండియన్స్. రంజీల్లో కూడా పెద్దగా ఆడిన సందర్భాలు లేవు. 2022లో రెండు రంజీ మ్యాచ్‌లు ఆడాడు. అదే ఏడాది విజయ్ హజారే ట్రోఫీలో మూడింట్లో మెరిశాడు.



# లక్నో వర్సెస్ పంజాబ్.. ఈ ఐదుగురి ఆట మిస్ అవ్వొద్దు



గెలుపుతో జోష్‌లో ఉన్న లక్నో సూపర్ జియాంట్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య ఇవాళ టఫ్ వార్ జరగనుంది. ఇరు జట్లలోని బ్యాటర్లు సూపర్ ఫామ్‌లో ఉండటం, బౌలింగ్ యూనిట్ కూడా సమష్టిగా రాణిస్తుండటంతో నేటి మ్యాచ్ చివరి వరకు రసవత్తరంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. నువ్వా నేనా అంటూ ఇరు టీమ్స్ ఢీ అంటే ఢీ అంటున్నాయి. ఈ నేపథ్యంలో లక్నో-పంజాబ్ పోరులో తప్పక గమనించదగిన ఆటగాళ్లు ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..శ్రేయస్ అయ్యర్ఇంటర్నేషనల్ లెవల్‌లో అదరగొడుతున్న అయ్యర్.. అదే ఫామ్‌ను ఐపీఎల్‌లోనూ కంటిన్యూ చేస్తున్నాడు. తొలి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ మీద 42 బంతుల్లో 97 పరుగులు చేశాడు. అందులో 5 ఫోర్లతో పాటు ఏకంగా 9 సిక్సులు ఉన్నాయి. కెప్టెన్‌గానూ అదరగొడుతున్న అయ్యర్.. ద్వితీయ విఘ్నాన్ని దాటేందుకు తన 100 పర్సెంట్ ఇవ్వడం ఖాయం.శశాంక్ సింగ్పంజాబ్ పించ్ హిట్టర్ శశాంక్ సింగ్ మళ్లీ బ్యాట్‌తో వీరంగం స ృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. గత మ్యాచ్‌లో 16 బంతుల్లో 44 పరుగులు చేశాడతను. సింగిల్ హ్యాండ్‌తో మ్యాచ్‌ను ముగించేయడం శశాంక్‌కు బ్యాట్‌తో పెట్టిన విద్య.నికోలస్ పూరన్‌లక్నో కీలక బ్యాటర్ పూరన్ నెక్స్ట్ లెవల్ ఫామ్‌లో ఉన్నాడు. ఎదురొచ్చిన బౌలర్లను అతడు పిచ్చకొట్టుడు కొడుతున్నాడు. అతడు గానీ క్రీజులో కుదురుకున్నాడా పంజాబ్ నుంచి ఇట్టే మ్యాచ్‌ను లాక్కొని వెళ్లిపోతాడు.మిచెల్ మార్ష్‌లక్నో ఓపెనర్ మిచెల్ మార్ష్ కూడా ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. బ్రేకుల్లేని బుల్డోజర్‌లా దూసుకెళు‌_న్నాడు. ప్రత్యర్థి బౌలర్లపై బౌండరీల వర్షం కురిపిస్తున్నాడు. అతడ్ని ఆపకపోతే పంజాబ్ నుంచి మ్యాచ్ చేజారినట్లే.అర్ష్‌దీప్ సింగ్‌పంజాబ్ టీమ్‌లో మ్యాచ్‌ను మలుపు తిప్పే బౌలర్లు చాలా మందే ఉన్నారు. అయితే అందరి కంటే కూడా లీథల్ పేసర్ అర్ష్‌దీప్ చాలా కీలకం. లాస్ట్ మ్యాచ్‌లో అతడు 2 వికెట్లు పడగొట్టాడు. ఎకనామికల్‌గానూ బౌలింగ్ చేశాడు.

# గుడ్ న్యూస్.. వృద్ధుల పేరుతో ఇన్వెస్ట్ మెంట్, డబుల్ ప్రాఫిట్

సీనియర్ సిటిజన్లకు అదిరిపోయే వార్త వచ్చేసింది. ఈ క్రమంలో ఏప్రిల్ 1, 2025 నుంచి వ ృద్ధుల వడ్డీ ఆదాయంపై మినహాయింపు పరిమితి రూ. 50,000 నుంచి రూ.1,00,000 వరకు అమల్లోకి వచ్చింది. దీంతో సీనియర్ సిటిజన్లు ఫిక్స్‌డ్ డిపాజిట్ సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ ఆదాయంపై లక్ష వరకు పన్ను రహిత ప్రయోజనాలను పొందుతారు. సాధారణంగా దేశంలోని చాలా మంది సీనియర్ సిటిజన్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లను సురక్షితమైన, స్థిరమైన పెట్టుబడి ఎంపికగా భావిస్తారు. పదవీ విరమణ తర్వాత, వారి ప్రధాన లక్ష్యం వారి పొదుపుల నుంచి ఎలాంటి రిస్క్ లేకుండా రాబడి పొందడం.పన్ను ఉపశమనంఅందుకే వారి ములధనాన్ని వడ్డీ రేట్లు ఆకర్షణీయంగా ఉండే వంటి ఇతర పథకాలలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తారు. దీనిని ద ృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం వంటి పథకాలపై పన్ను మినహాయింపు పరిధిని రెట్టింపు చేసింది. ఇప్పుడు సీనియర్ సిటిజన్లకు ఎక్కువ వడ్డీతో పాటు పన్ను ఉపశమనం కూడా లభిస్తుంది. ఇది వారి ఆర్థిక స్థితిని మునుపటి కంటే మరింత మెరుగుచేస్తుంది. ప్రస్తుతం ఒక వ ృద్ధుడి నుంచి వార్షిక వడ్డీ ఆదాయం రూ. 50,000 దాటితే, దానిపై తీసివేయబడుతుంది. కానీ బడ్జెట్ 2025 ప్రకారం, ఈ పరిమితి ఏప్రిల్ 1, 2025 పెంచారు.




# కోహ్లీ ఆ హీరోయిన్‌ను ప్రేమించాడా



టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, బాలీవుడ్ హీరోయిన్ అనుష్క శర్మల గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. సినీ-క్రీడా రంగాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన జంటలలో విరాట్ కోహ్లీ ,అనుష్క శర్మ కూడా ఒకరు. విరాట్ కోహ్లీ అత్యుత్తమ క్రికెటర్లలో ఒకరైతే, అనుష్క శర్మ బాలీవుడ్‌లో ప్రముఖ నటి. వీరిద్దరి కలయిక సినీ-క్రీడా ప్రేమికులను ఒకే చోట చేర్చింది. ఆ యాడ్ షూటింగ్ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది.కొన్నాళ్లు రిలేషన్‌లో వీరిద్దరు తర్వాత తమ బంధాన్ని పెళ్లిగా మార్చుకున్నారు. కొంతకాలం డేటింగ్ చేసిన తర్వాత, 2017లో ఇటలీలో సైలెంట్‌గా వివాహం చేసుకున్నారు. విరాట్,అనుష్క దంపతులకు కూతురు , కుమారుడు ఉన్నారు. ఇదిలా ఉంటే కోహ్లీ గురించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. కోహ్లీ గతంలో ఓ హీరోయిన్‌తో రిలేషన్‌లో ఉన్నారని ప్రచారం జరిగింది. ముఖ్యంగా బ్రెజిలియన్ మోడల్ ఇసబెల్ లియిట్‌తో విరాట్ కోహ్లీ సంబంధం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. వీళ్లిద్దరూ 2012లో సింగపూర్ లోని ఓ షాపింగ్ మాల్‌లో కలుసుకున్నారు.ఆ తర్వాత వీరిద్దరూ కొంతకాలం డేటింగ్ చేశారని, అయితే ఆ తర్వాత కొన్ని కారణాల వల్ల విడిపోయారు. అలాగే, 2007లో మిస్ ఇండియా యూనివర్స్ విజేత అయిన సారహ్ జేన్ డయాస్ తో కూడా విరాట్ కోహ్లీ కొంతకాలం డేటింగ్ చేశాడు. వీళ్లిద్దరూ చాలాసార్లు పబ్లిక్ లో కూడా కనిపించారు. కానీ, వీళ్లిద్దరూ తమ ప్రేమాయణం గురించి ఎప్పుడూ బహిరంగంగా మాట్లాడలేదు.హీరోయిన్ తమన్నాతో కూడా కోహ్లీ రిలేషన్‌లో ఉన్నారని ప్రచారం జరిగింది. తమన్నా, కోహ్లీ ఇద్దరు కలిసి ఓ యాడ్ షూటింగ్ చేశారు. ఆ సమయంలో వీరు ప్రేమలో ఉన్నారనే రూమర్ వైరల్ అయింది.అయితే ఇవన్నీ కేవలం ప్రచారాలకే మాత్రమే పరిమితం అయ్యాయి.చివరకు కోహ్లీ తాను ప్రేమించిన అనుష్క శర్మనే వివాహం చేసుకుని వైవాహిక జీవితాన్ని సాఫీగా సాగిస్తున్నారు.

# టాస్ గెలిచిన పంజాబ్.. ఫస్ట్ బ్యాటింగ్ ఎవరిదంటే




ఐపీఎల్ మరో ఆసక్తికర మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. హార్డ్ హిట్టర్లతో నిండిన రెండు బలమైన జట్లు అమీతుమీకి సిద్ధమవుతున్నాయి. లఖ్‌నవూ క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగబోతోంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని పంజాబ్ కింగ్స్ లెవెన్, రిషభ్ పంత్ సారథ్యంలోని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగుతున్నాయి.టాస్ గెలిచిన పంజాబ్ టీమ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో లఖ్‌నవూ టీమ్ మొదట బ్యాటింగ్‌కు దిగబోతోంది. ఇరు జట్లలోని బ్యాటర్లు సూపర్ ఫామ్‌లో ఉండటం, బౌలింగ్ యూనిట్ కూడా సమష్టిగా రాణిస్తుండటంతో నేటి మ్యాచ్ చివరి వరకు రసవత్తరంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. నువ్వా నేనా అంటూ ఇరు టీమ్స్ ఢీ అంటే ఢీ అంటున్నాయి.తుది జట్లు:లఖ్‌నవూ సూపర్ జెయింట్స్: మిచెల్ మార్ష్, మార్క్రమ్,
నికోలస్ పూరన్, రిషభ్ పంత్, బదోనీ, డేవిడ్ మిల్లర్, అబ్దుల్ సమద్, శార్దూల్ ఠాకూర్, దిగ్వేశ్ సింగ్, రవి బిష్ణోయ్, ఆవేశ్ ఖాన్పంజాబ్ కింగ్స్: ప్రియాంశ్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్, శ్రేయస్ అయ్యర్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, శశాంక్ సింగ్, సూర్యవంశ్, మార్కో జాన్సన్, చాహల్, ల్యాకీ ఫెర్గూసన్, అర్ష్‌దీప్ సింగ్

# పరిస్థితులు మారతాయి.. సీఎస్కే పరిస్థితిపై జడేజా ఆసక్తికర పోస్ట్

చెన్నై జట్టు వరుస పరాజయాలతో సతమతమవుతోంది. మొదటి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను ఓడించి ఈ సీజన్‌ను గొప్పగా ప్రారంభించిన చెన్నై ఆ తర్వాత ఓటమి బాట పట్టింది. హోమ్ గ్రౌండ్‌లో ఆర్సీబీ చేతిలోనూ, గువాహటిలో రాజస్తాన్ చేతిలోనూ ఓటమి పాలై విమర్శలు ఎదుర్కొంటోంది.ఐదుసార్లు ఐపీఎల్ ట్రోఫీలను అందుకున్న చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఈ సీజన్‌లో మాత్రం తడబడుతోంది. వరుస పరాజయాలతో సతమతమవుతోంది. మొదటి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను ఓడించి ఈ సీజన్‌ను గొప్పగా ప్రారంభించిన చెన్నై ఆ తర్వాత ఓటమి బాట పట్టింది. హోమ్ గ్రౌండ్‌లో ఆర్సీబీ చేతిలోనూ, గువాహటిలో రాజస్తాన్ చేతిలోనూ ఓటమి పాలై విమర్శలు ఎదుర్కొంటోంది. ఇటు ఆటగాళ్లతో పాటు, అటు సీఎస్కే అభిమానులు కూడా డీలా పడ్డారు.సీఎస్కే అభిమానులను ఉత్సాహపరిచేందుకు ఆ జట్టు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ పోస్ట్ పెట్టాడు. తను, ధోనీ కలిపి ఆడుతున్న ఫొటోను షేర్ చేసి.. పరిస్థితులు మారుతాయి అంటూ జోష్ నింపే ప్రయత్నం చేశాడు. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, ఈ సీజన్‌లో ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు ఆడి ఒక విజయం, రెండు పరాజయాలు ఎదుర్కొన్న సీఎస్కే తన తర్వాతి మ్యాచ్‌లో ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో తలపడబోతోంది.ఐపీఎల్ పాయింట్ల పట్టికలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఏడో స్థానంలో ఉంది. తర్వాతి మ్యాచ్‌ల్లో గెలిచి పాయింట్ల పట్టికలో పైకి ఎగబాకాలని చెన్నై కృతనిశ్చయంతో ఉంది. కాగా, ఇప్పటివరకు చెన్నై ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఛేజింగ్ చేసింది. తొలి మ్యాచ్‌లో గెలిచి తర్వాతి రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయింది. తర్వాతి మ్యాచ్ స్వంత మైదానం అయిన చెన్నైలో జరగబోతోంది. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి తీరాలని చెన్నై టీమ్ ప్రణాళికలు రచిస్తోంది.



# రియాన్ పరాగ్‌కు అంత పొగరా.. అతడిపై నిషేధం విధించాలంటూ నెటిజన్ల కామెంట్లు



ఐపీఎల్‌లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు చెన్నై సూపర్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడిం చింది. రియాన్ పరాగ్ సారథ్యంలో రాజస్తాన్ ఈ సీజన్‌లో తొలి విజయం సాధించింది. విజయం అనంతరం జరిగిన ఓ ఘటనలో రియాన్ పరాగ్ ప్రవర్తన చాలా మందికి కోపం తెప్పించింది.యువ క్రికెటర్, రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ పై క్రికెట్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతడిపై వెంటనే నిషేధం విధించాలని డిమాండ్లు చేస్తున్నారు. దానికి అభిమానులతో అతడు వ్యవహరించిన తీరే కారణం. ఐపీఎల్ భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు చెన్నై సూపర్ కింగ్స్ 6 పరుగుల తేడాతో ఓడించింది.

# తెలుగు వారు నటించిన పరిపూర్ణమైన తెలుగు సినిమా



ప్రియదర్శి రూప కొడువాయూర్ జంటగా మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన 'సారంగపాణి జాతకం' సినిమా ఏప్రిల్ 18న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ప్రియదర్శి మాట్లాడుతూ, "నేను ప్రామిస్ చేసి చెబుతున్నాను. ఇది ఒక గ్రేట్ మూవీ. అందరినీ నవ్వించే సినిమా. ఏప్రిల్ 18 నుంచి తెలుగు ప్రేక్షకులకు సంపూర్ణ వినోదం అందబోతోంది. ఈ మూవీ టీమ్ బ్రిలియంట్ టీమ్.. ఇది నా డ్రీమ్ టీమ్.. ఇంద్రగంటి దర్శకత్వంలో నటించాలన్న నా కల 'సారంగపాణి జాతకం' సినిమాతో తీరింది. ఫేవరెట్ టీచర్ దగ్గర చదువుకోవడం లాంటిది ఆయనతో పనిచేయడం. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ గారికి ధన్యవాదాలు. ఆయనా ఒక పాజిటివ్ ఫోర్స్. మా యూనిట్ అందరి జాతకాలు చాలా బాగున్నాయి. మేం చక్కని విజయాన్ని అందుకోబోతున్నాం" అన్నారు.నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ "నా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది ఇంద్రగంటి మోహనకృష్ణ మూవీ నాని జెంటిల్‌మన్, దాని తర్వాత చక్కని ప్రేమకథతో, సుధీర్‌బాబుతో సమ్మోహనం. ఈ రెండూ కూడా మంచి పేరు, సక్సెస్ తెచ్చాయి. ఇప్పుడు ఆ విజయాలను 'సారంగపాణి జాతకం' కొనసాగిస్తుంది. జంధ్యాల గారితో 'చిన్నోడు-పెద్దోడు' సినిమా రాయిం చుకు న్నాను.. 'ఆదిత్య 369' సినిమా రాయిం చుకున్నాను. జంధ్యాల గారితో ఒక కామెడీ సినిమా తీయాలని అనుకున్నాను. కానీ కుదరలేదు. మంచి కామెడీ సినిమా తీయాలన్న కోరిక 'సారంగపాణి జాతకం'తో తీరింది. ఈ సినిమాని రెండు నెలల ముందే విడుదల చేయాలని అనుకున్నప్పటికీ, హడ్రీగా విడుదల చేయడం, పుష్ప-2 స్వింగ్‌లో విడుదల చేయడం మంచిది కాదు.. ఇది సమ్మర్‌లో కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా అనే ఉద్దేశంతో ఏప్రిల్ 18 విడుదల చేస్తున్నాను. ఫ్యామిలీ మొత్తం సినిమా చూడాలంటే సమ్మరే కరెక్టని భావించాను. ఇది జాతకాల మీద తీసిన సినిమా. నేను భగవంతుణ్ణి, జాతకాలని నమ్ముతాను. ఎందుకు నమ్ముతానంటే, ఒక బ్యాడ్ పిరియడ్ ఉన్నప్పుడు ఇన్నాళ్ళు నాకు బ్యాడ్ పిరియడ్ తప్పదు అని కొంతమంది చెప్పారు. నా పరిస్థితి ఏమిటని అడిగితే, 2015 నుంచి నీ జీవితం అద్భుతంగా వుంటుందని చెప్పారు.

# ఆ పాత్రకు అర్హుడు ఎన్టీఆర్ మాత్రమే



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ అంటే ప్రతి దర్శకుడికి ప్రేమ, గౌరవం కూడా. బాల్యం నుండి తాతయ్య నందమూరి తారక రామారావు నుండి నటనను ఒంటబట్టించుకున్నాడు జూ. ఎన్టీఆర్. పెద్దాయన దర్శకత్వంలో హిందీలో రూపుదిద్దుకున్న 'బ్రహ్మర్షి విశ్వామిత్ర'లో బాల భరతుడిగా నటించాడు. అలానే బాల్యంలోనే బుల్లితెరలో 'భక్త మార్కండేయ' గా చేసి మెప్పించాడు. ఇక గుణశేఖర్ దర్శకత్వంలో అందరూ పిల్లలతో తెరకెక్కిన 'రామాయణం' గురించి చెప్పక్కర్లేదు. రాముడి పాత్రలో చక్కగా ఒదిగిపోయాడు ఎన్టీఆర్. అలాంటి ఎన్టీఆర్ నటించిన 'దేవర-1' జపాన్ లో రిలీజ్ అవుతున్న సందరరేగా అక్కడి ప్రజలతో ఎన్టీఆర్, ఆ చిత్ర దర్శకుడు కొరటాల శివ ఇంటరాక్ట్ అయ్యారు.

అక్కడ ఒకానొక సందరరేలో కొరటాల శివ తన మనసులో మాటను బయటపెట్టాడు. తెలుగువారు, ఆ మాట కొస్తే భారతీయులు గర్వించదగ్గ దర్శకుడు కె. విశ్వనాథ్ గురించి ఆయన చెప్పారు. కళాతపస్వి కె. విశ్వనాథ్ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించేలా సినిమాలు తీశారని తెలిపారు. ఆయన రూపొందించిన క్లాసిక్ మూవీస్ లో 'సాగర సంగమం' కూడా ఒకటి అని అన్నారు. కమల్ హాసన్ హీరోగా నటించిన ఆ సినిమాను ఇవాళ తమ తరం దర్శకులు ఎవరైనా రీమేక్ చేయాలనుకుంటే అందుకు ఒకే ఒక్క ఛాన్స్ ఎన్టీఆర్ అని కితాబిచ్చారు కొరటాల శివ. జూనియర్ ఎన్టీఆర్ లో ఉన్న పొటెన్షియాలిటీ మామూలు కాదని, 'సాగర సంగమం' వంటి శాస్త్రీయ న ృత్య ప్రధానమైన చిత్రంలో చేసే సత్తా, సత్తువ ఎన్టీఆర్ కే ఉన్నాయని అన్నారు. బేసికల్ గా ఎన్టీఆర్ సంప్రదాయ న ృత్యం చేసుకున్న వ్యక్తి కావడంతో ఆ పాత్రకు సంపూర? న్యాయం చేయగలడని చెప్పారు. కె. విశ్వనాథ్ గురించి కొరటాల శివ మాట్లాడుతుంటే ఎన్టీఆర్ సైతం హర్షాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ హిందీ సినిమా 'వార్ -2' తో పాటు, ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నారు. ఆ తర్వాత ఎన్టీఆర్, కొరటాల కాంబోలో 'దేవర -2' సెట్స్ పైకి వెళ్ళొచ్చు!

# సినిమాలు ఆడితేనే ఉంటారు.. లేదా ఇంటికెళ్లాల్సిందే




వెబ్ మీడియా, రివ్యూలు, సోషల్ వీడియాలో నెగటివ్ పోస్ట్‌లు పెడుతున్న వారిపై నిర్మాత నాగవంశీ మండిపడ్డారు. సినిమా హిట్ టాక్ తెచ్చుకున్నప్పుడు దాన్ని ఎందుకు ప్రోత్సహించరని ప్రశ్నించారు. నా సినిమాల్ని బ్యాన్ చేయండి.. నా సినిమాలకు రివ్యూలు రాయకండి.. ఇంటర్వ్యూలు తీసుకోకండి.. అసలు నా సినిమాలకు కవరేజ్ ఇవ్వకండి. నా సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలుసు' అంటూ విరుచుకుపడ్డారు. 'మ్యాడ్ స్క్వేర్'లో కంటెంట్ ఉంది కాబట్టే, హిట్ అయిందని నిర్మాత నాగవంశీ అన్నారు. పెంచిన టికెట్ ధరలను మంగళవారం నుంచి సాధారణ స్థాయికి తీసుకువచ్చామని చెబుతూ మంగళవారం ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.

"కంటెంట్ లేకపోయినా సీక్వెల్ కాబట్టి సినిమా ఆడుతోందని కొందరు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టారు. ఎలా ఉన్నా చూడటానికి 'బాహుబలి2', 'పుష్ప2', 'కేజీఎఫ్2' కాదు కదా! సినిమా ఆశించినంత లేకపోయినా చూడటానికి ఇందులో నటించిన వాళ్లేమీ పెద్ద హీరోలు కాదు. 'కోర్టు' బాగుంది కాబట్టి చూశారు. పక్క సినిమా బాగోలేక దాన్ని చూడలేదు. అలాగే 'మ్యాడ్ స్క్వేర్' బాగుంది కాబట్టి చూస్తున్నారు. వేరే మూవీలు బాగోలేవని దీన్ని చూడటం లేదు. ఇది అందరూ తెలుసుకోవాలి. 'స్వాతిరెడ్డి' పాటపైనా కామెంట్లు చేశారు. కంటెంట్ లేదు. సెకండాఫ్ పండలేదని అంటున్నారు. నేను థియేటర్‌లో చాలాసార్లు సినిమా చూశా. ప్రేక్షకుల నుంచి స్పందన బాగుంది. జనాలకు తెలిసినంత బాగా రివ్యూలు రాసేవాళ్లకి తెలియడం లేదా" అని ఆయన ప్రశ్నించారు. "సినిమా విడుదలై రివ్యూలు వచ్చిన తర్వాత కూడా ప్రెస్‌మీట్ పెట్టాను. అయితే వాటిపై నేనేమీ మాట్లాడలేదు. వాళ్ల పని వాళ్లు చేశారు. కానీ, ఆ రివ్యూల మీద సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మీరు, మేమూ కలిసి పనిచేయాలి. నేను సినిమాలు తీసి విడుదల చ్టేస్తేనే మీ వెబ్‌సైట్స్ రన్ అవుతున్నాయి.

నేను ఇంటర్వ్యూలు ఇస్తేనే మీ యూట్యూబ్ ఛానళ్లు పనిచేస్తున్నాయి. మేము ప్రకటనలు ఇస్తేనే మీ సైట్స్ నడుస్తాయి. సినిమాను చంపకండి. సినిమా ఆడుతున్నప్పుడు కూడా 'కంటెంట్ లేని మూవీ ఎందుకు ఆడుతుందో తెలియదు' అంటూ తీర్పులివ్వకండి. సినిమాలు ఆడితేనే మీరూ ఉంటారు. లేకపోతే ఇంటికి వెళ్లాల్సి ఉంటుంది. అది గుర్తుపెట్టుకుని ప్రవర్తించండి?" అని నాగవంశీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే కూతురు బోల్డ్ ఫొటోలు లీక్



నేహా శర్మ.. ఈ పేరు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన తొలి సినిమా 'చిరుత'లో నేహా శర్మ హీరోయిన్‌గా నటించింది.ఆ తరువాత "కుర్రాడు" అనే మరో తెలుగు సినిమాలో కూడా నటించారు.ఆమె ఎక్కువగా హిందీ చిత్రాలలో నటించారు. వాటిలో కొన్ని.."క్రూక్" ,"యమలా పగ్లా దీవానా 2" ,"తుమ్ బిన్ 2" , "తానాజీ",ఆమె "ఇల్లీగల్" అనే వెబ్ సిరీస్‌లో కూడా నటించారు. ఆ తరువాత కొన్ని తెలుగు సినిమాల్లో నటించి నప్పటికీ నేహా శర్మ కెరీర్‌కు అవి దోహదపడలేదు.దీంతో అవకాశాలు లేక ప్రస్తుతం ఖాళీగానే ఉంటోంది ఈ బ్యూటీ. అయితే తాజాగా ఈ బ్యూటీ చేసిన పని ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. నేహా శర్మ కుటుంబం రాజకీయాల్లో కొనసాగుతుంది. నేహా శర్మ తండ్రి అజయ్ శర్మ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.అజయ్ శర్మ ప్రస్తుతం బీహార్‌లోని భాగల్‌పూర్ నియోజకర్గం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లో తన కూతురు నేహా శర్మ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అజయ్ శర్మ ప్రకటించారు. దీంతో రామ్ చరణ్ హీరోయిన్ పొలిటికల్ ఎంట్రీ ఫిక్స్ అని అంతా భావించారు.అయితే అజయ్ శర్మనే ఎన్నికల్లో పోటీ చేశారు. ఇదిలా ఉండగా నేహా శర్మ చేసిన పని వల్ల ఆమె తండ్రి రాజకీయంగా కొందరికి టార్గెట్ అయ్యారు. నేహా శర్మ తాజాగా తన వెకేషన్ ఫొటోలను రిలీజ్ చేసింది. అమ్మడు ప్రస్తుతం శ్రీలంక టూర్‌లో ఉంది. దీనికి సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. సముద్ర తీరంలో ఎంజాయ్ చేసిన ఫొటోలను అభిమానులకు లీక్ చేసింది.

# అనసూయ థైస్ షో..అదే మ్యాజిక్



యాంకర్ అనసూయ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనసూయ తర్వాత యాంకర్‌గా అవతారం ఎత్తింది. ముఖ్యంగా జబర్ధస్త్ షో ద్వారా ఫుల్ పాపులారిటీని సంపాదించుకున్న అనసూయ ..తద్వారా పలు సినిమాల్లో కూడా ఛాన్స్‌లు కొట్టేసింది. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. ముఖ్యంగా రంగస్థలం సినిమాలో రంగమ్మత్తగా అనసూయ నటనకు మంచి గుర్తింపు లభించింది.అందం, నటనతో అనసూయ చాలామంది అభిమానులను సంపాదించుకుంది. సోషల్ మీడియాలో చెక్కు చెదరని అభిమాన గణం ఆమె సొంతం. అనసూయకు సోషల్ మీడియాలో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. ఈ హాట్ బ్యూటీ 40 ఏళ్ల వయస్సులో కూడా యంగ్ స్టార్స్‌కు గట్టి పోటినిస్తోంది. ఫిజిక్ మెయిన్‌టైన్ చేసే విషయంలో ఆమె చూపించే శ్రద్ధకు ఎవరైనా ఫిదా అవాల్సిందే. చీరకట్టిన, మోడ్రన్ డ్రెస్ వేసిన తన చూపులతోనే గుచ్చేసే అనసూయ.. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫొటోస్ షేర్ చేసి కుర్రాళ్ళ మతి పోగొట్టింది. అనసూయ తన లేటెస్ట్ ఫొటోలోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.పింక్ కలర్ డ్రెస్‌తో కూడిన ఫొటోలను తన షోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ అమ్మడు ట్రెండీ డ్రెస్‌లో తన అందాలతో మతి పొగొడుతుంది. రంగుల దుస్తుల్లో రంగమ్మత్త ఫొటోలు చూస్తే మతిపోతుంది.ముఖ్యంగా తన థైస్ హైలెట్ అయ్యేలా ఇచ్చిన ఫోజులు గురించి ఎంత చెప్పుకున్న తక్కువే. క్యూట్ అందాలతో కుర్రాళ్ల హృదయాలను కొల్లగొట్టేస్తోంది అనసూయ. రోజు రోజు గ్లామర్ డోస్ రెట్టింపు చేస్తూ తన అందచందాలతో మైమరిపిస్తుంది.సినిమా షూటింగ్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నా సోషల్ మీడియలో నిత్యం తెగ సందడి చేస్తోంది.తాజా షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి. ముద్దుగుమ్మ అందాలకు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. అన్నం తింటున్నావా.. అందం తింటున్నావా ముంచెత్తుతున్నారు.

# కిర్రాక్ లుక్ లో నాని..



నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శైలేశ్ కొలను కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. మే 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ మూవీపై అంచనాలను భారీగా పెంచేశాయి. తాజాగా ఈ సినిమాకి సంబంధించి సోషల్ మీడియా వేదికగా నాని మరో కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చేతిలో స్టైలిష్‌గా గన్ పట్టుకుని సిగరెట్ కాలుస్తూ నాని ఊరమాస్ లుక్‌లో కిర్రాక్‌గా కనిపిస్తున్నాడు. ఈ పోస్టర్‌కు 'లోడెడ్ అండ్ కుక్డ్' అంటూ క్యాప్షన్ ఇచ్చి, మరో 30 రోజుల్లో హిట్-3 వస్తుందని పేర్కొన్నారు. ఇక ఈ సినిమాలో శైలేశ్ కొలను హీరో నానిని విభిన్నంగా చూపించబోతున్నారు. ఇప్పటికే కశ్మీర్ ప్రాంతంలో కీలక సన్నివేశాలు, యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించారు. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ అర్జున్ సర్కార్ పాత్రలో కనిపించనున్నారు. నాని సొంత బ్యానర్ వాల్‌పోస్టర్ సినిమాతో కలిసి యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.

# చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో ఆడవాళ్లు లేరా..? ఆ నటుడుకి వార్నింగ్ ఇచ్చిన యాంకర్ రష్మి



బుల్లితెర యాంకర్ రష్మి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన రష్మి.. సినిమాల్లో సరైన అవకాశాలు దొరక్కపోవడంతో బుల్లితెర మీద యాంకర్ అవతారం ఎత్తింది. జబర్ధస్త్ షోలో యాంకర్‌గా కనిపించిన తరువాత రష్మి జాతకమే మారిపోయింది. జబర్ధస్త్ షో రష్మికి ఫుల్ పాపులారిటీని తెచ్చిపెట్టింది. ముఖ్యంగా రష్మి -సుడిగాలి సుధీర్‌ల మధ్య కెమిస్ట్రీ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే.టీవీ రంగంలో రష్మి -సుడిగాలి సుధీర్‌లపెయిర్ సంచలనం సృష్టించారని అని చెప్పాలి. వీరిద్దరూ కలిసి కనిపిస్తే చాలు ఆ షో సూపర్ హిట్ అనే రేంజ్‌కి వెళ్లిపోయిందంటే వీరి క్రేజ్ ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ షో ద్వారా వచ్చిన పాపులారిటీతో రష్మి పలు సినిమాల్లో హీరోయిన్‌గా కూడా అవకాశాలు దక్కించుకుంది. యాంకర్ రష్మీ ఇటీవల కాలంలో నిత్యం వార్తాల్లో నిలుస్తున్నారు. లేటెస్ట్ ఫొటో షూట్‌లతో పాటు, తన కామెంట్స్‌తో రష్మి పేరు సోషల్ మీడియాలో మార్మోగిపోతుంది.

ఇక జబర్దస్త్ షో ఒకటైన సంగతి అందరికి తెలిసిందే.గతంలో జబర్దస్త్ ఎక్స్ట్రా జబర్దస్త్ అంటూ రెండు షోలు ప్రసారం అయ్యేవి. అయితే షోకు రేటింగ్స్ భారీగా పడిపోవడంతో ఎక్స్ట్రా జబర్దస్త్‌ను నిలిపి వేస్తున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు. దీంతో జబర్దస్త్ షో ఒక్కటి మాత్రమే ప్రసారం అవుతోంది. అయినప్పటికీ, షోకు క్రేజ్ మాత్రం రావడం లేదు.

# దమ్ముంటే నా సినిమాలు బ్యాన్ చేయండి: టాలీవుడ్ నిర్మాత సంచలనం



టాలీవుడ్ యంగ్ యాక్టర్స్ నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ 'మ్యాడ్' సినిమాతో ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందించారు. 2023లో విడుదలైన ఆ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించింది. తాజాగా ఈ మూవీకి సీక్వెల్ మ్యాడ్ స్క్వేర్ మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా రిలీజైంది. రూ. 50 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం రూ. 100కోట్ల దిశగా మూవీ దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర నిర్మాత నాగవంశీ మీడియాతో మాట్లాడారు. సినిమాలో కంటెంట్ ఉంది కాబట్టే హిట్ అయిందన్నారు. సినిమాపై అనవసర నెగిటివ్ రివ్యూలు రాస్తున్నవారిపై ఆయన ఫైర్ అయ్యారు. సినిమా హిట్ టాక్ తెచ్చుకున్నప్పుడు దాన్ని ఎందుకు ప్రోత్సహించరని ప్రశ్నించారు.'కంటెంట్ లేకపోయినా కూడా సీక్వెల్ కాబట్టి ఆడుతోందని కొంత మంది సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సరికాదు. ఎలా ఉన్నా చూడడానికి ఇదేం బాహుబలి2, పుష్ప2, కేజీఎఫ్2 సినిమా కాదు. సినిమాలో కంటెంట్ లేకుండా చూడడానికి ఇందులో స్టార్ హీరోలు నటించలేదు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861